నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
గురువారం | మార్చి 21, 2024 | www.navatelangana.com

బొట్ల దేవస్వామి కుటుంబానికి సీఐటీయూ నాయకుల పరామర్శ

నవతెలంగాణ-వరంగల్

రోడ్డు ప్రమాదంలో మరణించిన పారిశుద్ధ కార్మికుడు బొట్ల దేవస్వామి కుటుంబాన్ని మున్సిపల్ యూనియన్ నాయకులు పరామర్శించారు. మేడారం జాతరలో పని ముగించుకొని వస్తున్నా క్రమంలో గట్టమ్మ దేవాలయం సమీపంలో స్వచ్ఛ భారత్ ఆటో కార్మికుడు బొట్ల దేవస్వామి19 ఫిబ్ర వరి 2024 నాడు రోడ్డు ప్రమాదంలో గాయపడి ఎంజీఎంలో కొద్ది రోజులు చికిత్స చేయించుకున్నాడు. పరిస్థితి తీవ్రంగా మారడంతో వెంటనే హైదరాబాద్ కు చికి త్స పొందుతూ 19 మార్చ్ 2024 నాడు మరణించినారు. వరంగల్ ఎంజీఎం మార్చురీ వద్ద అతని కుటుంబ సభ్యులను యూని యన్ నాయకులు పరామర్శించి అనంతరం వరంగల్ మ హానగరపాలక సంస్థ సీఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్‌ను సంప్రదించగా ములుగు జిల్లా కలెక్టర్ ద్వారా రూ.1.50 లక్షలు, హనుమకొండ జిల్లా కలెక్టర్ ద్వారా రూ.1.50 లక్షలు అదేవిధంగా వరంగల్ మహా నగర పాలక సంస్థ ద్వారా లక్ష రూపా యలు వారి కుటుంబాలకు ఉద్యోగం ఇస్తామని పూర్తి హామీ ఇవ్వడం జరిగింది.



ఈ కార్యక్రమంలో టిఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు బొట్ల బిక్షపతి మాదిగ, సిఐటియు జిల్లా నాయకులు ఉప్పలయ్య, తెలంగాణ ఎంప్లాయిస్ అసోసి యేషన్ టిఈఏ హన్మకొండ జిల్లా అధ్యక్షులు బొట్ల రమేష్, మున్సిపల్ జాక్ వర్కింగ్ ప్రెసిడెంట్ ధర్మరాజు, రాజారపు భాస్కర్, టిఎంఈడబ్ల్యూఏ అధ్యక్షులు మున్నంగి రఘు, సిఐటియు అధ్యక్షులు బారుపట్ల మహేష్‌తో తదితరులు పాల్గొని బొట్ల దేవస్వామి మృతదేహానికి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

శరీర దానానికి 25 మంది అంగీకారం



నవతెలంగాణ-కాశిబుగ్గ

వరంగల్ నగరంలోని కాకతీయ మెడికల్ కాలేజ్ కి 25 మంది తమ మరణానంతరం శరీర దానానికి అంగీకరించినట్లు తెలంగాణ నేత్ర అవయవ శరీరదాతల అసోసియేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు కోన్ రెడ్డి మల్లారెడ్డి తెలిపారు. ఈ మేరకు బుధవారం అసోసియేషన్ ఆధ్వర్యంలో 25మంది వారి మరణాంతరం తమ మతదేహాలను కుటుంబ సభ్యుల ద్వారా వైద్యవిద్య నిమిత్తం దానంచేస్తామని అంగీకారం తెలుపుతూ హామీ పత్రాలను కేఎంసి ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్ దాస్, అనాటమీ అధిపతి డాక్టర్ పద్మజలకు అంగీకార పత్రాలను అందించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ వ్యక్తి మరణానంతరం మతదేహాలను కాల్చడం పూడ్చడం వల్ల ఎలాంటి ప్రయోజనం లేదని వైద్య కళాశాలలకు దానం చేయడం వల్ల వైద్య విద్యార్థులకు పార్థివ దేహం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ప్రజాకవి కాళోజీ నారాయణరావు, ఆయన సోదరుడు రామేశ్వరరావు, వారి కుటుంబ సభ్యులు వారి మరణానంతరం పార్థివ దేహాలను వైద్య కళాశాలకు దానం చేసి ఆదర్శవంతులుగా నిలిచారని కొనియాడారు. అవయవ శరీర దానాలు చేసేవారు 8790548706, 9703738699 గల నెంబర్లకు సంప్రదించాలని కోరారు. అనంతరం 25 మంది దాతలకు కేఎంసీ ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్‌దాస్ అభినందనలు తెలుపుతూ విల్ సర్టిఫికెట్స్ అందించారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు శంకర్ రావు యాదవ్, ఉపేందర్‌రెడ్డి, రాజమౌళి, రాజేంద్రప్రసాద్, కేదారి, అనాటమీ సిబ్బంది మహబూబ్, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు అండగా ఉన్న కాంగ్రెస్‌కే మద్దతు

నవతెలంగాణ-నెక్కొండ

బీసీలకు అండగా ఉన్న కాంగ్రెస్ పార్టీకే పార్లమెంట్ ఎన్నికల్లో సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని తెలంగాణ బీసీ ఫెడరేషన్ కులాల సమితి మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం కన్వీనర్ పెండ్యాల హరిప్రసాద్ అన్నారు. బుధవారం తెలంగాణ బీసీ ఫెడరేషన్ కులాల సమితి మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ పెండ్యాల హరిప్రసాద్ ఈ మేరకు పత్రిక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ ప్రభుత్వం 16 కార్పొరేషన్లు ఏర్పాటు చేయడాన్ని స్వాగతిస్తూ సీఎం రేవంత్‌రెడ్డి, బిసి మంత్రి పొన్నం ప్రభాకర్, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డిలకు కతజ్ఞతలు తెలిపారు. త్వరలోనే నూతనంగా ఏర్పాటు చేసిన కార్పొరేషన్‌లకు పాలక మండలి వేసి, బడ్జెట్ కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. మహబూబాబాద్ పార్లమెంట్ కన్వీనర్‌గా తనను ప్రకటించినందుకు రాష్ట్ర అధ్యక్షులు బెల్లరపు దుర్గారావు, ప్రధాన కార్యదర్శి కీర్తి యుగంధర్‌లకు హరిప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు.

గురువయ్య ఆశయాలు సాధిస్తాం : సీపీఎం



నవతెలంగాణ-దుగ్గొండి

ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించి ఆకలి బాధలు లేని సమ సమాజ కోసం పోరాడిన బీరం గురువయ్య ఆశయాలను సాధిస్తామని ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ కార్యదర్శి సారంపల్లి వాసుదేవ రెడ్డి, సీపీఎం వరంగల్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఈసంపెల్లి బాబు అన్నారు. ఇటీవల అనారోగ్యంతో మరణించిన సీపీఎం సీనియర్ నాయకుడు, తిమ్మంపేట పిఎసిఎస్ మాజీ అధ్యక్షుడు గురువయ్య సంస్మరణ సభ అక్కపెల్లి సుధాకర్ అధ్యక్షతన బుధవారం నిర్వహించగా ముఖ్యఅతిథిగా వారు హాజరై మాట్లాడారు. ఏ ఆశయం కోసం అయితే ఆయన ఎర్రజెండా పట్టుకున్నారో ఆ జెండాను సమున్నతంగా నిలబెడతామని ప్రతినబూనారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు కోరబోయిన కుమారస్వామి, బుక్క సమ్మయ్య, పుచ్చకాయల కష్టారెడ్డి, నరసింహారెడ్డి, భాస్కర్ రెడ్డి, మనోహర్, చంద్రు, వీరాచారి, శ్రీనివాస్‌రెడ్డి, వీరారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, అశోక్‌రెడ్డిలు పాల్గొన్నారు.

పశువైద్యసేవల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి


నవతెలంగాణ-పర్వతగిరి



మూగ జీవాల వైద్య సేవల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని పశుసంచార వైద్యశాల ప్రాజెక్ట్ సమన్వయకర్త డాక్టర్ భగీష్ మిశ్రా అన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలోని పశు సంచార వైద్యాశాల 1962 వాహనాలను బుధవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వాహనాల్లోని పరికరాలు, మందులు, రికార్డు లను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మూగజీవాల వైద్య సేవ ల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. సిబ్బంది అందిస్తున్న సేవలపై ఆయన సంతప్తి వ్యకం చేస్తూ సిబ్బంది ఎల్లప్పుడూ విధుల పట్ల అప్రమత్తతో ఉండాలని తగుసూచనలు, సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం మేనేజర్ పి.శివకుమార్, ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ రాము, వాహనాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కమిషనర్‌ని కలిసిన సీఐటీయూ, టీఎంఆర్పీఎస్

నవతెలంగాణ-వరంగల్



కొత్తగా వరంగల్ మున్సిపల్ కమిషనర్‌గా వచ్చిన అశ్విని తానాజీ వాకాడేను సీఐటీయూ, టిఎం ఆర్‌పీఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల సమస్యలపై త్వరలో కలుస్తామని చెప్పారు. కార్పొరేషన్ లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులు 90 శాతం దళితులే నని, వారికి న్యా యం చేయాలని తెలిపారు. కమిషనర్ ని కలిసిన వారిలో టీఎంఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు బొట్ల బిక్షపతి, సీఐటీయూ మునిసిపల్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఉప్పలయ్య, జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్పుల ధర్మరాజు, సీఐటీయూ మున్సిపల్ యూనియన్ అధ్యక్షుడు బరుపట్ల మహేష్,టీఎంఈడబ్ల్యూఏ జిల్లా అధ్యక్షుడు మున్నంగి రఘు తదితరులు పాల్గొన్నారు.

పన్నుల వసూళ్లలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలుతప్పవు

- జీడబ్ల్యుఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే



నవతెలంగాణ-వరంగల్

పన్నుల వసూళ్లలో నిర్లక్ష్యం తగదని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీవాకడే అన్నారు. పన్నువసూళ్ల పురోగతిపై ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో రెవెన్యూ అధికారులతో సమీక్ష సమావేశంలో కమిషనర్ నిర్వహించా రు. సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. 2023-24 ఆర్థిక సంవత్సరం లక్ష్యం రూ. 97.66 కోట్లు కాగా, ఇప్పటివరకు 60 శాతంతో రూ.63.96 కోట్ల పన్నుల సేకరణ జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆర్‌ఐల వారిగా వసూళ్ల పురోగతిని పరిశీలించిన కమిషనర్ వసూళ్లపై అసంతృప్తి వ్యక్తం చేశారు. కమిషనర్ మాట్లాడుతూ పన్ను వసూళ్లకు కేవలం 10 రోజులు మాత్రమే సమయం మిగిలి ఉన్నదని 95 శాతం పన్ను వసూళ్లలక్ష్యంగా ఆర్‌ఐలు, బిల్ కలెక్టర్లు అంకిత భావంతో నిర్దేశించిన లక్ష్యాలను కచ్చితంగా చేరు కోవాల్సిందేనని లేనిచో కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతీ బిల్‌కలెక్టర్ వద్దఉన్న బకాయిదారుల వెంటపడి పన్నులు సేకరించాలన్నారు. ప్రభుత్వం కల్పించిన వడ్డీపై 90శాతం రాయితీపై ప్రజల్లో అవగాహన కల్పించి ముఖ్యంగా బకాయిదారుల నుండి పన్నువసూలు చేయాలన్నారు. ఆదాయాల వారీగా కాకుండా అసెస్మెంట్ల వారిగా వసూళ్లు జరపాలని, బిల్‌కలెక్టర్లు వారికి కేటాయించిన పరిధిలో ఉదయం వేళలో క్షేత్ర స్థాయిలో ఇండ్లు, వాణిజ్యేతర పన్ను వసూలు లక్ష్యంగా, ఉదయం 11 తర్వాత కమర్షియల్ వసూలు, 3 గంటల తర్వాత బడా బకాయిదారుల పైన దష్టి సారించి పన్ను వసూళ్లు చేయాలన్నారు. ప్రతిరోజు రెవెన్యూ అధికారి, ఇన్‌స్పెక్టర్‌లు పన్నుల ప్రగతిని నివేదించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్, డిప్యూటీ కమిషనర్లు గొడిశాల రవీందర్, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిబంధనల మేరకే భవన నిర్మాణ అనుమతులు

నిబంధనల మేరకే భవన నిర్మాణ అనుమతులు ఇవ్వడం జరుగుతుందని బల్దియా కమీషనర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. క్షేత్ర స్థాయి పర్యటనలో భాగం గా బుధవారం హన్మకొండ పరిధిలోని బాలసముద్రం,నక్కల గుట్ట, సర్క్యూట్ హౌస్ రోడ్, శాంతి నగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించి భవన నిర్మాణ అనుమతులు,నీటి సరఫరా విధానం, ప న్ను వసూళ్ల తీరును పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ బాలసముద్రం ప్రాంతంలో కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణానికి టీఎస్‌బిపాస్ ద్వారా దరఖాస్తు చేసుకున్న నేపథ్యంలో క్షేత్ర స్థాయిలో పరిలించి డాక్యుమెంట్స్ ను పరిశీలించి దరఖాస్తు తీరును టౌన్ ప్లానింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. నక్కలగుట్ట రెడ్‌బస్ క్యాంటీన్ ప్రాంతంలో నిర్మాణ అనుమతుల కోసం సమర్పించిన నక్ష పరిశీలించి నిబంధనల ప్రకారం దరఖాస్తు చేశారా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. నక్కలగుట్ట ప్రధాన రహదారి ప్రాంతంలోని చెన్నై షాపింగ్ మాల్ ప్రాంతంలో నూతనం గా నిర్మిస్తున్న షాపింగ్ మాల్‌కు ఎన్ఓసీ అనుమతుల నిమిత్తం పరిశీలన చేసిన కమీషనర్ నిబంధనల మేరకు సెట్‌బ్యాక్‌తో పాటు సూచించి న కొలతలు తీసుకొని నిర్ధారణ జరిపించారు. బాల సముద్రం ప్రాంతం లో కొనసాగుతున్న పన్ను వసూ ళ్ల విధానాన్ని పరిశీలించి ఆన్ లైన్ ద్వారా బిల్లుల చెల్లింపు విధానాన్ని పరిశీలించారు. హన్మకొండ సర్క్యూట్ రోడ్ లో భవన నిర్మాణ అనుమతుల కోసం దరఖాస్తు స్వీకరించిన తరుణం లో కమీష నర్ పరిశీలన చేశారు. నీటి సరఫరా తీరు పరిశీలన లో భాగంగా శాంతి నగర్‌లో క్షేత్రస్థాయి పరిశీలన జరిపి స్థానికులతో మాట్లాడి నీటి సరఫరా సరిగా జరుగుతుందా ? ఎంత సేపు నల్లా నీరు వస్తుంది? వంటి విషయాలను అడిగి తెలుసు కున్నారు.

ఈ సందర్భంగా అధికారులు నీటి క్లోరి నేషన్ విధానాన్ని సరఫరా అవుతున్న నీటిని తీసు కొని ప్రయోగాత్మకంగా చేసి కమీషనర్‌కు చూపించారు. ఇదే ప్రాంతం లో స్థానికులు ఫిర్యాదు చేస్తూ డ్రైనేజీలు శుభ్రం చేయడం లేదని తెలుపగా స్పం దించిన కమీషనర్ వెంటనే డ్రైనేజీ శుభ్రం చేయించాలని ముఖ్య ఆరోగ్యాధికారిని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో సీఎంఓహెచ్ డాక్టర్ రాజేష్, సిటీ ప్లానర్ వెంకన్న, డిప్యూటీ కమిషనర్ గొడిశాల రవీందర్, ఈఈ రాజయ్య, డీఈ సంతోష్, ఆర్ఓ సుదర్శన్, టీపీఓలు సుష్మ, బషీర్, ఏఈలు మేనక, విజయ లక్ష్మి, శానిటరీ ఇన్స్పెక్టర్ లు గోల్కొండ శ్రీను,అనిల్, ఆర్ఐ రజని పాల్గొన్నారు.

మీడియా సెంటర్‌ను ప్రారంభించిన జిల్లా ఎన్నికల అధికారి





నవతెలంగాణ-వరంగల్

జిల్లా కలెక్టరేట్‌లోని డిపిఆర్ ఓ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సెంటర్ , మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ (ఎంసీఎంసీ) ను వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పి.ప్రావీణ్య బుధవారం ప్రారంభించారు. పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని ఎప్పటికపుడు మీడియా సెంటర్ ద్వారా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా కు అందించాలని సూచించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎంసీఎంసీ కమిటీ ద్వారా చెల్లింపు వార్తలను గుర్తించడం, ప్రచురణ , ముందస్తు అనుమతి లేకుండా ప్రకటనలను ప్రసారం చేయడం, సంబంధిత అభ్యర్థి ప్రచార వ్యయంలో వాటిని లెక్కించడం, సోషల్ మీడియాలో అభ్యర్థులు రాజకీయ పార్టీల ప్రకటనలకు వంటివి సకాలంలో ఆమోదం మంజూరు చేయాలన్నారు. వార్తాపత్రి కలు, ఇ-పేపర్‌లు, టెలివిజన్ ఛానెల్‌లు, స్థానిక కేబుల్ నెట్‌వర్క్‌లు, సోషల్ మీడియా, మూవీ హౌస్‌లు, ఎస్ఎంఎస్‌లు, ఇతర ఆడియో-వీడియో విజువల్ మీడియాలతో సహా ప్రకటనలను ఎంసీఎంసీ నుండి ముందస్తు అనుమతి పొందిన తర్వాత మాత్రమే ప్రసారం, విడుదల చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో డిపిఆర్ఓ ఆయుబ్ అలీ, అదనపు పీఆర్ ఓ ప్రేమలత, ఎలక్షన్ పర్యవేక్షకులు విశ్వనారాయణ, రమేష్, ఎంసీఎంసి సభ్యులు శ్రీధర్, మెందు రవీందర్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల గ్రీవెన్స్ సెల్ పరిశీలన

ఎన్నికల సంఘం నిబంధన ప్రకారం సీజ్ చేసిన వాటిని ఎలక్షన్ సీజర్ మేనేజ్మెంట్ సిస్టం పోర్టల్ లో విధిగా నమోదు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.ప్రావిణ్య పేర్కొన్నారు. బుధవారం హనుమకొండ కుడా కార్యాలయాల సముదాయ భవనంలో గల జిల్లా సహకార అధికారి కార్యాలయంలో ఏర్పాటుచేసిన జిల్లా ఎన్నికల గ్రీవెన్స్ సెల్ ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రీవెన్స్ సెల్‌లోని స్ట్రాంగ్ రూమ్ రికార్డుల నిర్వహణ, పోలీస్ బందోబస్తు, జిల్లా ఎన్నికల గ్రీవెన్స్ సెల్ లో నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లాకలెక్టర్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల పారదర్శకంగా నిర్వహణలో భాగంగా కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిస్టికల్ సర్వలెన్స్, బందాలు పర్యవేక్షణ లో స్వాధీనం చేసుకున్న డబ్బు మద్యం బంగారం తదితర వివరాలను పోర్టల్‌లో సకాలంలో నమోదు చేయాలన్నారు. నిబద్ధతతో పనిచేస్తూ ప్రతి రోజు గ్రీవెన్స్ లో స్వీకరించిన వాటిని నిబంధనల మేరకు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ రామ్‌రెడ్డి, డిఆర్‌డిఓ కౌసల్యాదేవి, డిటిఓ విజయ సారథి, అసిస్టెంట్ రిజిస్టర్ సుమలత, సీనియర్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు, జూనియర్ అసిస్టెంట్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అందుబాటులో ఉంటా




నవతెలంగాణ-కాశిబుగ్గ

కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ఏ చిన్న ఆపద వచ్చిన ఆదుకుంటానని వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. 18వ డివిజన్ ముఖ్య కార్యకర్తల సమావేశం బుధవారం మాజీ కార్పొరేటర్ కుందారపు రాజేందర్ ఆధ్వర్యంలో నిర్వహించగా నరేందర్ హాజరై మాట్లాడుతూ పార్టీని మోసం చేసి వెళ్లిన నాయకులను పట్టించుకోవద్దని కాలమే వారికి సరైన సమాధానం చెబుతుందన్నారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో అందరం కలిసికట్టుగా పని చేసి టిఆర్ఎస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు తాండ్ర భాస్కర్, ఐత అరుణ్, పోలేపాక ప్రశాంత్, మనోహర్, జక్కం దాస్, ప్రేమ్, మనోజ్, రంజిత్, శ్రీనివాస్, నవీన్, రవి, తదితరులు పాల్గొన్నారు.

రైఫిల్ షూటింగ్‌కు గుడిబడి విద్యార్థులు

నవతెలంగాణ-కాశిబుగ్గ



ఏప్రిల్ 29 నుండి కాకినాడలో జరిగే ఇంటర్ డైరెక్టరేట్ షుటింగ్ ఛాంపియన్ కాంపిటేషన్ జాతీయ స్థాయి ఎన్‌సీసీ షూటింగ్ శిబిరానికి కాశిబుగ్గలోని నరేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల (గుడిబడి) కి చెందిన 9వ తరగతి విద్యార్థులు శివ, అభినవ్, లిప్సికలు ఎంపికైనట్లు హెచ్ఎం వెంకటేశ్వరరావు తెలిపారు. ఈసందర్భంగా బుధవారం పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల హెచ్‌ఎం వెంకటేశ్వరరావు, ఎన్‌సిసి అధికారి జోగు ప్రవీణ్ కుమార్, ఉపాధ్యాయులు కుమారస్వామి, అజయ్ బాబు, శ్రావణ్ కుమార్, తదితరులు అభినందించారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఇద్దరికి జైలుశిక్ష

నవతెలంగాణ-నెక్కొండ

మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా నిర్ధారణ అయిన కేసులో ఇద్దరు వ్యక్తులకు న్యాయమూర్తి రెండు రోజుల పాటు జైలు శిక్ష విధించినట్లు ఎస్సై ఎం.మహేందర్ తెలిపారు. మంగళవారం ఎస్సై మహేందర్ ఆధ్వర్యంలో పోలీసులు తనఖీ చేపడుతుండగా బోనాల సంతోష్ కుమార్, నగిల్లి అనుస్ కుమార్ అనే ఇద్దరు వ్యక్తులను తనిఖీ చేయగా అధిక మోతాదులో మద్యం సేవించి వాహనాలను నడుపుతున్నట్లు నిర్ధారణ కాగా ఇరువురిని నర్సంపేట సెకండ్ క్లాస్ స్పెషల్ మెజిస్ట్రేట్ వెంకటేశ్వర్లు ముందు హాజరు పరచగా ఇద్దరికీ రెండు రోజుల సాధారణ జైలు శిక్ష తో పాటు రూ.500 జరిమానా విధించారన్నారు. దారావత్ లింగాయ, పేరుమల్ల ఉపేందర్, సుంకారి సత్యనారాయణ, ఈసాలవాటి శివ కుమార్, మహేశ్ అనే వ్యక్తులకు రూ.4800 జరిమాన విధించారు. వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, తప్పని సరిగా వాహన పత్రాలు, హెల్మెట్ ధరించాలని ఎస్సై సూచించారు.

అన్ని అనుమతులున్నా ఇంటి నిర్మాణం అడ్డుకుంటున్న అధికారులు

నవతెలంగాణ-కాశిబుగ్గ

గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ పరిధిలోని బాలాజీ నగర్ జంక్షన్ సమీపంలోని తమ ఇంటికి అన్ని అనుమతులు ఉన్న కొంతమంది కావాలని తమను ఇబ్బందులు గురిచేస్తున్నారని బాధితుడు కత్తెరశాల భరత్ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం బాలాజీనగర్ జంక్షన్ సమీపంలోని తన ఇంటికి వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాధితుడు కత్తెరశాల భరత్ మాట్లాడుతూ దుబాసి వెంకట పాపయ్య అనే పట్టేదారు వద్ద తాము 215 గజాల స్థలాన్ని కొనుగోలు చేసి మున్సిపాలిటీ నుండి అన్ని అనుమతులు తీసుకొని ఇల్లు నిర్మించుకున్నామని తెలిపారు. కానీ ఇటీవల తమ కాలనీకి చెందిన కొంతమంది తమ స్థలంలో నుండి 30 ఫీట్లరోడ్డు వెళుతుందని మున్సిపాలిటీ ద్వారా తమకు నోటీసులు అందించి ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బిల్డింగ్ పర్మిషన్, హౌస్ నెంబర్, కరెంట్ మీటర్, ఇంటి నెంబర్ ఇచ్చిన మున్సిపాలిటీ అధికారులుఇప్పుడు కొంతమంది వ్యక్తుల మాటలు నమ్మి తమ ఇంటిని కూల్చుతామని చెప్పడం ఎంతవరకు సమంజసమన్నారు. ఇప్పటికైనా మున్సిపాలిటీ ఉన్నత అధికారులు తమ ఇంటి పత్రాలను పూర్తిస్థాయిలో పరిశీలించి తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు.



గవర్నర్‌కు మంత్రి కొండా సురేఖ శుభాకాంక్షలు

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



తెలంగాణ రాష్ట్ర గవర్నర్‌గా రాజ్‌భవన్‌లో సిపి రాధాకృష్ణన్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి బుధవారం అ టవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మా దాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ హాజరైశుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ యజ్ఞానికి సంపూర్ణ సహకారం అందించాలని మంత్రి కోరారు.

రమేష్‌కు ఎమ్మెల్యే నాయిని పరామర్శ

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కాకతీయ యూనివర్సిటీ కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి అసిస్టెంట్ ప్రొఫెసర్ ధరావత్ రమేష్ అనారోగ్యంతో బాధపడుతూ హనుమకొండ బాలసముద్రంలోని అరవింద ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా బుధవారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సందర్శించి పరామర్శించారు. సంఘటనకు గల కారణాలను తెలుసుకొని మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి వైద్యులకు సూచించారు.

క్రీడలో గెలుపోటములు సహజం : సీఐ

నవతెలంగాణ-కమలాపూర్

క్రీడలో గెలుపు ఓటములు సహజమని సిఐ హరికష్ణ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో కమలాపూర్ ప్రీమియర్ లీగ్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ హరికష్ణ మాట్లాడుతూ ప్రతి క్రీడలో గెలుపోటములు సహజమని అన్నారు. కమలాపూర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ లో విజేతగా నిలిచిన జమ్మికుంట జట్టుకు సిఐ షీల్డ్‌తో పాటు నగదు బహుమతి రూ.20,116లు, రన్నరప్ కమలాపూర్ జట్టుకు రూ. 10,116లతోపాటు షీల్డ్ అందజేశారు.

ఈ కార్యక్రమంలో విశ్వ భారతి హై స్కూల్ కరస్పాండెంట్ మధుబాబు, ప్రిన్సిపాల్ రాజు, బాలసాని దేవేందర్ గౌడ్, మౌటం హరీష్, నిరంజన్, వీరేశలింగం, జగన్ తదితరులు పాల్గొన్నారు.

వాహనాలకు సరైన పత్రాలు కలిగి ఉండాలి

నవతెలంగాణ-కమలాపూర్

ప్రతీ వాహనానికి సరైన పత్రాలు కలిగి ఉండాలని సిఐ హరికష్ణ అన్నారు. బుధవారం మండలంలోని ట్రాక్టర్ ఓనర్లు, డ్రైవర్లతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెహికల్ నడుపుతున్న ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ ను పాటించాలని నిబంధనలు పాటించని వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. సరైన ధృవపత్రాలు లేని వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ట్రాక్టర్ డ్రైవర్లు, ఓనర్లు, తదితరులు పాల్గొన్నారు.

అనుమానాస్పద నగదు లావాదేవీలపై నిఘా పెట్టాలి : కలెక్టర్

నవతెలంగాణ-సుబేదారి

అనుమానాస్పద నగదులావాదేవీలపై నిఘా పెట్టాలని, ఏక మొత్తంగా జరిగిన ఫోన్ పే, గూగుల్ పే ఖాతాలపై దృష్టి సారించాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్ సూచించారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో రెవెన్యూ, పోలీస్, ఎక్సైజ్, తదితర శాఖల అధికారులతో జిల్లా ఇంటెలిజెన్స్ కమిటీ సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో గత నాలుగు నెలలుగా స్వాధీనం చేసుకున్న మత్తు పదార్థాల వివరాలు, బ్యాంకుల ద్వారా జరిగిన నగదు లావాదేవీలు, ఎక్కువ సంఖ్యలో కొనుగోలు చేసిన వస్తువుల వివరాలను సంబంధిత శాఖ అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నా రు. దీని ప్రకారంగా సమావేశ వివరాలను రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి



తెలియజేస్తామన్నారు. సాధారణంగా మద్యం దుకాణాలకు ఎంత మద్యం కేటాయించబడుతుంది, ఈ ఎన్నికల సమయంలో ఎంత తీసుకుంటున్నారనే వివరాలను డిస్ట్రిక్ట్ ఇంటెలిజెన్స్ కమిటీ దష్టికి తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమి షనర్ అంబర్‌కిషోర్‌ఝా మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎన్నికల నిర్వహణను అధికారులు, సిబ్బంది సమన్వయంతో పకడ్బందీగా చర్యలు చేపట్టాలన్నారు.

ఎన్నికల నిబంధనల మేరకు అన్ని రకాలుగా విచారణ చేసి నగదు, ఇతర వస్తువుల జప్తు చేసి సంబంధిత అధికారులకు నివేదికను సమర్పించాలని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు రాధిక గుప్తా, వెంకటరెడ్డి, డిఆర్‌ఓ వైవీ.గణేష్, ట్రైనీ ఐఎస్ శుభం నాగారలే, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు వెంకటేష్, నారాయణ, డీఆర్డీవో నాగ పద్మజ, జిల్లా ఖజానా శాఖ డిడి రాజు, ఎక్సైజ్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ శ్రీనివాస్, హనుమకొండ, కాజీపేట, పరకాల ఏసీపీలు దేవేందర్‌రెడ్డి, తిరుమల్, కిషోర్ కుమార్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

అసమానతలు లేని సమాజం కోసం పోరాడాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి



నవతెలంగాణ-హన్మకొండ

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, నిజాంరాజు, జనగామ ప్రాంతంలో విసునూరు దొరలకు వ్యతిరేకంగా భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం ఎర్రజెండా నాయకత్వంలో పోరాడిన దానునాయక్‌ను స్ఫూర్తిగా తీసుకొని సమాజంలోని అసమానతలకు వ్యతిరేకంగా పోరాడాలని సీపీఎం జిల్లా కార్యదర్శి బోట్ల చక్రపాణి పిలుపునిచ్చారు. బుధవారం దానునాయక్ 74వ వర్ధంతి సందర్భంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో హన్మకొండ ఏకశిలా పార్కు కూడలిలోని దానునాయక్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చక్రపాణి మాట్లాడుతూ దేవరుప్పుల మండలం ధర్మపురం లంబాడి గిరిజనులకు సంబంధించిన భూమిని సుమారు 120 ఎకరాలను విసునూరు దొర ఆక్రమిస్తే ఈ భూమి మాకే దక్కాలని దానునాయక్ కుటుంబం చుట్టుపక్కల ఉన్న గిరిజనులను ప్రజలను సమీకరించి ఆంధ్రమహాసభ సంఘం నాయకత్వంలో విసునూరు దొరలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుంటే వారికి అండగా రజాకార్లను పంపించి ఆ కుటుంబాన్ని గిరిజనులను అనేక రకాలుగా చిత్రహింసలకు పెట్టినా వీరి పోరాటంతో వెనక్కి వెళ్లారన్నారు. కుటుంబ సభ్యులను ఐదుగురిని ఒకేసారి చితిలో పేర్చి వారి చితిని వారే తగలబెట్టుకునేలాగా చిత్రహింసలు పెట్టి చంపేశారని అయినా ఎర్రజెండాను విడవకుండా దేశ్‌ముఖ్‌లు, జమీందారులు, దొరలు, రజాకార్లు భారత సైన్యం అండతో గ్రామాలపై పడి వందలాది మంది దళనాయకులను కాల్చి చంపడంతోదీనికి వ్యతిరేకంగా దాను నాయక్ పెద్ద ఎత్తున పోరాటం నిర్వహించారని కొనియాడారు. రజాకార్ల సైన్యం దొరలు కలిసి అత్యంత దారుణంగా 1950 మార్చి 20న చంపేశారని తుది గడియల్లో సైతం ఆయన పెదవులపై కమ్యూనిస్టు పార్టీ వర్ధిల్లాలి... శత్రువు అంతం చూడాలని నినాదాలు చేస్తూ వీరమరణం పొందారని ఆయన కొనియాడారు. ఇలాంటి మహోన్నతమైన చరిత్ర కలిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని రజాకార్ల సినిమా పేరుతో హిందూ, ముస్లింల గొడవగా చూపించడం హేయమైన చర్యగా ఆయన అభివర్ణించారు. దానునాయక్ స్ఫూర్తిగా కుల,మత, ప్రాంత అసమానతలు లేని సమాజం కోసం పోరాడాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వీ.వీరన్న, కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్, నాయకులు వి.రాజు, ఓ.సాంబయ్య, జే రమేష్, కే ,కుమారస్వామి,రవీంద్ర, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

చైర్మన్ జంగాకు కార్యకర్తల అభినందనలు

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



తెలంగాణ రాష్ట్ర కో-ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్‌గా జంగా రాఘవ రెడ్డి నియమితులైన సందర్భంగా బుధవారం వారి నివాసంలో ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి వారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలతో శాలువాలుతో సన్మానించి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు మాట్లాడుతూ జంగా అందరివాడని ఏ ఆపద వచ్చిన సహాయం చేయడంలో ముందుంటాడని గొప్ప ప్రజా సేవకుడు నాయకుడు అని కొనియాడారు. ఇంకా ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, మాజీ సర్పంచులు, మాజీ కౌన్సిలర్లు డివిజన్ల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ హామీలన్నీ నెరవేర్చాలి

నవతెలంగాణ-ఎల్కతుర్తి



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాలు అమలు చేసి గ్రామీణ పేదలకు 6 గ్యారం టీలను అమలు చేస్తూ పట్ట ణ పేదలకు ఉపాధి హామీ ఉపాధి హామీ పనులు కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.ప్రసాద్ డిమాండ్ చేశారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, ఏఐఏడబ్ల్యుయూ జిల్లా వర్క్‌షాప్ ఎలుకతుర్తి ఆఫీసులో బు ధవారం జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రసాద్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ వాగ్దానం చేసిన, 6 గ్యారంటీల అమలుకు, తెల్ల రేషన్‌కార్డు ఉంటేనే లబ్ధిదారులను గుర్తిస్తామని తెలంగాణ ప్రభుత్వం చెప్పడం ఆందోళనకరంగా ఉందన్నారు. గత 10 ఏళ్ల పాలనలో ఒకకార్డు కూడా పేదలకు ఇవ్వలేదని, ఈ కాలంలో ఎదిగి వచ్చిన పిల్లల పేర్లు, పాత రేషన్‌కార్డులలో నమోదు చేసే అవకాశం కూడా లేకుండా చేశారని అన్నారు. ప్రభుత్వ స్థలాలలో గుడిసెలు వేసుకున్న పేదలకు, ఇండ్ల జాగ పట్టాలు ఇచ్చి, పేదలకు రూ.15వేలు రైతు భరోసా ఇవ్వాలని కోరారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు వాసుదేవరెడ్డి, జిల్లా కమిటీ సభ్యుడు గుమ్మడి రాజుల రాములు, రాష్ట్ర కమిటీ సభ్యురాలు అంబాల స్వరూప, జిల్లా కమిటీ సభ్యురాలు లోకిని స్వరూప, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో ఉచిత పశు వైద్య శిబిరం

నవతెలంగాణ-ఎల్కతుర్తి



పీవీ నరసింహారావు పశు వైద్య విశ్వవిద్యాలయం, ఎన్ఎస్ఎస్ జాతీయ సేవా పథకం వికాస తరంగిణి ఆధ్వర్యంలో మండలంలోని గోపాల్‌పూర్, చింతలపల్లి గ్రామంలో పశు వైద్య శిబిరాలు నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారుగా 400 పశువులకు గర్భకోశ, గాలికుంటు, చూడి, సంబంధిత పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు.

ఈ కార్యక్రమంలో సహాయ సంచాలకులు శ్రీనివాస్, వికాస తరంగిణి సభ్యులు సుభాష్‌రెడ్డి, పశువైద్య కళాశాల అధ్యాపక బందం సభ్యులు ఉషారాణి, సురేష్, విజయలక్ష్మి, ఆనంద్, అమత్ , సంపత్ వంశీకష్ణ, శ్రీను, రమ్య, విజయభాస్కర్, రాజశ్రీ, అనూష, ప్రీతి, రమేష్, తేజ, పశువైద్యాధికారులు దీపిక, రాజేష్, సిబ్బంది వనజారాణి, వేణుగోపాల్, కనకయ్య ఉమా, 39 మంది యూనివర్సిటీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నిబంధనల మేరకే లావాదేవీల నిర్వహణ ఉండాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్



నవతెలంగాణ-సుబేదారి

ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున నిబంధనల మేరకు నగదు లావాదేవీల నిర్వహణ ఉండాలని బ్యాంకర్లకు హనుమకొండ జిల్లాకలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. బుధవారం సాయంత్రం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని వివిధబ్యాంకర్లతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ మాట్లాడుతూ సూచించారు. రూ.50వేలకు మించి నగదును తీసుకునే ఖాతాదారులకు సూచనలు చేయాలని పేర్కొన్నారు. బ్యాంకు శాఖల మధ్య జరిగే నగదు రవాణా ఎన్నికల నిబంధనల మేరకు తూచా తప్పకుండా పాటించాన్నారు. అనుమానాస్పద లావాదేవీలపై బ్యాంకర్లు అప్రమత్తంగా ఉండాలన్నారు. అలాంటి లావాదేవీలను జిల్లా ఎన్నికల అధికారికి నివేదించాలన్నారు.

ఎన్నికల విధుల్లో పాల్గొనే బ్యాంకర్లు పోస్టల్ బ్యాలెట్ కు దరకాస్తు చేసుకోవాలని అన్నారు. బ్యాంకర్లు ఓటరు గుర్తింపు కార్డులను పొంది పోస్టల్ బ్యాలెట్ కు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని కోరారు.లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ఎం.శ్రీనివాస్ మాట్లాడుతూ బ్యాంకర్లు బ్యాంకులకు నగదు తరలించేటప్పుడు, తీసుకువచ్చేటప్పుడు నిబంధనలు తప్పకుండా పాటించాలని అన్నారు. నగదు తరలింపు గురించి వాహనాల నంబర్లతో పాటు ఎంత నగదు తరలిస్తున్నారనే సమాచారాన్ని సీ-విజిల్ యాప్ లో నమోదు చేయాలన్నారు. జిల్లా పరిధిలో, ఇతర జిల్లాలకు నగదు ను తరలించేటప్పుడు అందుకు సంబంధించిన సరైన ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలన్నారు.

ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు రాధిక గుప్తా, వెంకటరెడ్డి, డిఆర్వో వైవీ.గణేష్, ఎస్‌బీఐ, యూబీఐ, ఏపీజీవీబీ, కెనరా, ఇతర ప్రభుత్వ, ప్రైవేటు బ్యాంకుల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నూతన జాతీయ విద్యావిధానాన్ని రద్దు చేయాలి

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్.మూర్తి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

నూతన జాతీయ విద్యావిధానాన్ని వెంటనే రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎల్.మూర్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం కేయూలోని ఎస్‌డీఎల్‌సీ జాఫర్‌నిజాం సెమినార్ హాల్లో ఎస్ఎఫ్ఐ కాకతీయయూనివర్సిటీ కమిటీ 51వ మహాసభను నిర్వహించగాముఖ్య అతిథిగా హాజరైన ఆర్ఎల్.మూర్తి మాట్లాడుతూ సైంటిఫిక్ టెంపర్‌లేని నెప్పి-2020ని రద్దు చేయాలని, విద్యా సంస్థల్లో మతాన్ని జొప్పించడాన్ని కేంద్ర ప్రభుత్వం మానుకోవాలని, బడా పెట్టుబడిదారి కంపెనీలకు జీతగాళ్లుగా తయారు చేసే విద్యా విధానం రద్దుకై ఎస్ఎఫ్ఐ పోరాడుతుందని స్పష్టం చేశారు. యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తిని, అలాగే పూర్తిగా కేంద్ర విష కౌగిలిలోకి విద్యా వ్యవస్థను ఇముడ్చుకునే విధంగా బీజేపీ తయారు చేసిందని ఆరోపించారు. ఎన్ ఈపి-2020ని రద్దు చేసేంతవరకు విద్యార్థి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. అనంతరం 17 మందితో కేయూ నూతన ఎస్ ఎఫ్ఐ కమిటీని రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్.మూర్తి ప్రకటించారు. నూతనంగా ఎస్ఎఫ్ఐ కేయూ ప్రెసిడెంట్‌గా సాయి కిరణ్, కార్యదర్శిగా స్టాలిన్, ఉపాధ్యక్షులుగా పరిమిల, అరుణ్, సహాయ కార్యదర్శిగా అనూష,జస్వంత్ ట్రెజరర్‌గా అభిరామ్ కమిటీ సభ్యులుగా వరుణ్‌తేజ్, సాయి ప్రసన్న, సందీప్, తేజస్విని, సాయితేజ, పవన్‌లను ఎన్నుకున్నారు. అనంతరం మహాసభ నూతనంగా ఎన్నికైన కమిటీ ఈ తీర్మానాలను చేసింది.యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తిని పరిరక్షించాలని, కేయూ అభివృద్ధికి వెయ్యి కోట్లు కేటాయించాలని, యూనివర్సిటీలో ఖాళీగా ఉన్న టీచింగ్ నాన్‌టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని, పెంచిన ఫీజులనుతగ్గించాలని, సెల్ఫ్‌ఫైనాన్స్ కోర్సులను రెగ్యులర్ కోర్సులుగా చేయాలని, కేయూ ఉమెన్స్ బిటెక్ విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం కల్పించాలని, అమ్మాయిలకు జీఎసిహెచ్ సబ్ కమిటీని ఏర్పాటు చేయాలని తీర్మానించింది.

ఎన్నుకోబడిన కార్యవర్గం తీర్మానం చేసినటువంటి వాటిపై భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకొని యూనివర్సిటీల రక్షణకై యూనివర్సిటీలో నెలకొన్నటువంటి సమస్యల పరిష్కారానికి విద్యార్థి ఉద్యమ నిర్మిస్తామని ప్రకటించింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడినటు కమిటీకి రాష్ట్ర అధ్యక్షుడు అభినందనలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్, కాంట్రాక్ట్ లెక్చరర్స్ ప్రెసిడెంట్ లోతు శ్రీధర్, కుమార్, వివిధ డిపార్ట్‌మెంట్ల విద్యార్థులు, యూనివర్సిటీ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వైద్యుడిపై చర్యలు తీసుకోవాలి : డీవైఎఫ్ఐ

నవతెలంగాణ-సుబేదారి



యువకుని మతికి కారణమైన కాకతీయ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ లో యూరాలజీ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న వైద్యుని పై చర్యలు తీసుకోవాలని డీవైఎఫ్ఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి, జిల్లా ఉపాధ్యక్షులు మంద సుచందర్ హనుమకొండ కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ ఎ.వెంకట్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. కేఎంసి ఆసుపత్రిలో పనిచేస్తున్న వైద్యుల ప్రైవేట్ వైద్యంపై చర్యలు తీసుకోవాలని గతంలో అనేక సార్లు ప్రభుత్వం, అధికారుల దష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదని, దాని నిర్లక్ష్యం వల్లే రోగులు ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హనుమకొండ మండలం పలువేల్పుల గ్రామానికి చెందిన పసునూరి దేవేందర్ గత జూన్‌లో కేఎంసి యూరాలజీ డాక్టర్‌ను సంప్రదించి వారి సూచనల మేరకు కోర్సును వాడినా మూత్రపిండాల వ్యాధి తగ్గకపోవడంతో గత సెప్టెంబర్ యూరాలజీ డాక్టర్ నిర్వహిస్తున్న ప్రైవేటు క్లినిక్ వెళ్లి శస్త్ర చికిత్స చేసుకున్న వ్యాధి నయం కాలేదన్నారు. కేఎంసి యూరాలజీ డాక్టర్ నిర్లక్ష్యంవల్లే వ్యాధినయం కావడంలేదని ఆవేదన చెంది మార్చి 18న ఉత్తరం రాస్తూ ఆత్మహత్య చేసుకున్నారన్నారు.

ప్రభుత్వ హాస్పిటల్‌లో పనిచేస్తూ వేలాది రూపాయల ప్రజల సొమ్మును వేతనంగా తీసుకుంటూ ప్రజలకు సేవచేయాల్సిన వైద్యులు ప్రైవేటు క్లినిక్‌లు నిర్వహిస్తున్నారని ధనార్జనే ధ్యేయంగా పనిచేస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని, యువకుని మృతికి కారణమైన వైద్యుడిపై చర్యలు తీసుకొని ఆయన మెడికల్ సర్టిఫికెట్ ను రద్దు చేయాలని, మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలని డివైఎఫ్ఐ నేతలు వినతిపత్రంలో కోరారు.

పిచ్చుకలను పరిరక్షించుకోవాలి : మాజీ చీఫ్‌విప్ దాస్యం



నవతెలంగాణ-హన్మకొండ

ప్రపంచ పిచ్చుకల దినోత్సవ సందర్భంగా ఓరుగల్లు వైల్డ్‌లైఫ్ సొసైటీ ఆధ్వర్యంలో రూపొందించిన కరపత్రాలను మాజీ ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చూడడానికి చిన్న ప్రాణే అయినా, జీవవైవిధ్యంలో తన వంతు పాత్రను పోషిస్తోన్న పిచ్చుకలు నగరాలు కాంక్రీట్ జంగిళ్లుగా మారడం మూలాన కనుమరుగయ్యే ప్రమాదం ఏర్పడిందన్నారు. కమ్యూనికేషన్ రంగంలో వచ్చిన విప్లవం వల్ల పెరుగుతున్న రేడియేషన్ వల్ల చిట్టి గువ్వలు బలవుతున్నాయన్నారు. అంతరిస్తున్న పక్షుల జాబితాలో ఉన్న పిచ్చుకలను సంరక్షించాలన్న లక్ష్యంతో ఏటా మార్చి 20వ తేదీని పిచ్చుకల సంరక్షణ దినంగా ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటున్నామని ఇదేస్ఫూర్తితో వరంగల్ వైల్డ్‌లైఫ్ సొసైటీ ఆధ్వర్యంలో పలు రకాల వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఆ సంస్థ నిర్వహకులైన శ్యామ్‌సుందర్, నాగేశ్వర్‌రావులను అభినందించారు. పర్యావరణాన్ని తన శక్తిమేరకు కాపాడే పిచ్చుకలను రక్షించేందుకు పక్షి ప్రేమికులు నడుం బిగించాల్సిన పరిస్థితివచ్చిందని అభిప్రాయపడ్డారు. ప్రపంచ పిచ్చుకల దినోత్సవాన్ని పురస్కరించుకుని వాటి సంరక్షణ కోసం గిఫ్ట్ ఏ నెస్ట్అ నే కార్యక్రమాన్ని ప్రారంభిస్తునట్లు ప్రకటించారు. వేసవికాలం రానున్న తరుణంలో చెట్లన్నీ ఎండిపోయి పక్షులకు ఆవాసం, తాగునీరు కరువై వేలాది పక్షులు మృత్యువాత పడుతున్నాయని కాబట్టి వాటిని సంరక్షించడం కోసం ప్రజలందరూ ఈ కార్యక్రమంలో పాలుపంచుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సోదా కిరణ్, ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ బాధ్యులు శ్యామ్ సుందర్‌శర్మ, నాగేశ్వర్‌రావు, పర్యావరణ ప్రేమికులు తదితరులు పాల్గొన్నారు.

నర్సరీల్లో మొక్కలను సిద్ధంగా ఉంచాలి

- ట్రైనీ కలెక్టర్ శ్రద్ధ శుక్లా



నవతెలంగాణ-ఆత్మకూరు

వర్షాకాలంలో గ్రామాల్లో ఇంటింటికి మొక్కలు పంపిణీ చేసేందుకు నర్సరీలోని మొక్కలను సిద్ధం ఉంచాలని ట్రైని కలెక్టర్ శ్రద్ధ శుక్లా అన్నారు. బుధవారం మండలం పెంచికలపేటలోని నర్సరీ, ఉపాధి హామీ పనులను ట్రైనీ కలెక్టర్ శ్రద్ధ శుక్ల డీఆర్‌డీవో నాగపద్మజ, జిల్లా అదనపు గ్రామీణాభివద్ధి అధికారి శ్రీనివాసరావు ప్లాంటేషన్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలం వరకు మొక్కలన్నీ పంపకానికి సిద్ధంగా ఉండేలా చూసుకోవాలని అలాగే స్థానిక డిమాండ్ ప్రకారం మొక్కలు నర్సరీలో పెంచాలని ప్రతి ఇంటికి అవసరమైనన్ని పండ్ల, పూల మొక్కలు అలాగే నీడనిచ్చే మొక్కలు ఉండేలా చూసుకోవాలని తెలిపారు. అలాగే గ్రామంలో జరిగే ఉపాధి హామీ పని ప్రదేశాన్ని పరిశీలించారు. అక్కడ కూలీలతో మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి సంవత్సరానికి 100 రోజులు పని చేసుకునే అవకాశం ఉంటుందని. ఈ అవకాశాన్ని అందరు వినియోగించుకొని పనులు చేసుకోవాలని మార్కింగ్ ఇచ్చిన కొలత ప్రకారం పనిచేసి ప్రతి రోజు రూ.272 వచ్చే విధంగా చేసుకోవాలని, జాబ్‌కార్డులు ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాలన్నారు. ప్రతి గ్రామంలో కనీసం వందమంది ప్రతి రోజు పనిచేసేలా చూసుకోవాలని తెలియజేశారు. 100 రోజులు పూర్తి చేసుకున్న భిక్షపతి ని శాలువాతో సత్కరించారు. పని ప్రదేశంలో మస్టర్ మెయింటైన్ చేసే విధానం, రూ.272 వచ్చేలా మార్కింగ్ ఇచ్చిన విధానం, జాబ్ కార్డ్ అప్డేట్ చేసే విధానం పరిశీలించడం జరిగింది. తదనంతరం అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి ప్లాంటేషన్ మేనేజర్ శ్రీనివాస్‌రెడ్డి గూడెప్పహాడ్, తిరుమలగిరి, కామారం నర్సరీలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీనివాసరావు, ప్లాంటేషన్ మేనేజర్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, ఏపీఓ రాజిరెడ్డి, ఈసీ రాము, పంచాయతీ కార్యదర్శి మోహన్ రావు, టిఏలు సురేష్, శ్రీధర్, సుధాకర్ ఎఫ్ఏలు రహీంపాషా, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

మందుపిచికారిపై రైతులకు అవగాహన

నవతెలంగాణ-నడికూడ

మండల కేంద్రంలోని పాత గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో రైతులకు పంటల పై పీచికారి ఎలా చేయాలో ఎస్సార్ యూనివర్సిటీ అగ్రికల్చర్ విద్యార్థినిలు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంటపొలాల్లో పురుగు మందులు పిచికారీ సమయంలో రైతులు జాగ్రత్తలు పాటించటం మంచిదని పురుగు మందు పిచికారి చేసే సమయంలో రక్షణగా దుస్తులు, చేతికి గ్లౌజులు, ముక్కుకి, కళ్ళకు రక్షణగా కవచాలు ధరించాలన్నారు. ప్లాస్టిక్ డబ్బాలను కాల్చివేయాలని రైతులకు ఎస్సార్ యూనివర్సిటీ అగ్రికల్చర్ విద్యార్థినీలు శ్రీలత, శరణ్య, భవాని, గాయత్రి, జోష్న తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు పాల్గొన్నారు.

సిరి స్వచ్ఛంధ సంస్థ సేవలు అభినందనీయం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



సిరి స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవలు అభినందనియం అని హన్మకొండ జిల్లా సంక్షేమ అధికారి కె.మధురిమ అన్నారు. సిరి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన 3 నెలలు ఉచిత టైలరింగ్ శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్ పంపిణీ కార్యక్రమం 4వ డివిజన్ పెద్దమ్మగడ్డలోని జ్యోతిరావుపూలే సొసైటి కాలనీలో నిర్వహించగా డీడబ్ల్యుఓ మధురిమ, లా కాలేజి రిటైర్డ్ ప్రొఫెసర్ పద్మ లు హాజరై సర్టిఫికెట్స్ ను పంపిణి చేశారు. ఈ సందర్భంగా మధురిమ మాట్లాడుతూ మహిళలు ఇలాంటి ఉచిత శిక్షణ కేంద్రాలను ఉపయోగించుకొని టైలరింగ్ లో ప్రావీణ్యం సాధించి ఆర్థికంగా నిలదొక్కుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో సిరి స్వచ్చంధ సంస్థ అధ్యక్షులు డాక్టర్ పరికి సుధాకర్, శెరిఫ ఉన్నిస, ప్రొఫెసరు కుమారస్వామి, దినకర్, మెరుగు బాబు, సుధా మాధురి తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన టీఎన్‌జీఓస్ యూనియన్

నవతెలంగాణ-సుబేదారి



హనుమకొండ జిల్లాకలెక్టర్ సిక్తా పట్నాయక్, అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తాను టీఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ అధ్వర్యంలో ఉద్యోగ సంఘాల నేతలు కలిసి ఘనంగా సన్మానించారు. వారి చేతుల మీదుగా హనుమకొండ జిల్లా టీఎన్‌జీఓస్ యూనియన్ డైరీ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆకుల రాజేందర్ స్టాండింగ్ కౌన్సిల్ సమావేశం లో తీసుకున్న నిర్ణయలు, తీర్మానాలను కలెక్టర్ దృష్టికితీసుకువెళ్లారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తన పరిధిలో ఉన్న ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరిస్తూనాన్నని ఇక ముందు కూడా ఉద్యోగులకు సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తానన్నారు. జిల్లాను అభివృద్ధి చేయుటలో ఉద్యోగులు కీలకపాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. అసెంబ్లీ ఎన్నికలను ఏ విధంగా దిగ్విజయం చేశారో అదే విధంగా రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఉద్యోగులు చక్కగా పనిచేసి ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి పనికెల రాజేష్, కేంద్ర సంఘం నేతలు శ్యామ్ సుందర్, లక్ష్మి ప్రసాద్, సలీం, రామ్ ప్రసాద్, రాజేష్‌ఖన్నా, భరత్, శ్యామ్, పైడి రాజు,పృథ్వి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సంచార పశువైద్యశాల వాహనం తనిఖీ

నవతెలంగాణ-సుబేదారి

హనుమకొండ లో 1962 పశు సంచార వైద్యశాల వాహనాలను రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ భాగేష్ మిశ్రా బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వాహనంలో గల పరికరాల పనితీరు, మందులు, రికార్డులను పరిశీలించారు. 24 గంటలు అందిస్తున్న సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. సిబ్బంది విధులకు సక్రమంగా హాజరు కావాలని సూచించారు. ప్రోగ్రాం మేనేజర్ పి.శివకుమార్ మాట్లాడుతూ అత్యవసర పశు వైద్య సేవలకు 1962 నెంబర్‌కు కాల్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మేనేజర్ రాము, లక్ష్మణ్, డాక్టర్ సాహిత్య, డాక్టర్ ఉదయ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఓటరు నమోదుకు ఏప్రిల్ 15వరకు అవకాశం

ఆర్డీఓ డీఎస్ వెంకన్న



నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

కొత్తగా ఓటరు నమోదు చేసు కునే వారికి ఏప్రిల్ 15వరకు అవ కాశం ఉందని రెవెన్యూ డివిజనల్ అధి ,కారి డీఎస్ వెంకన్న అన్నారు. బుధ వారం డివిజన్ కేంద్రంలోని తన కార్యా లయంలో అన్ని రాజకీయ పార్టీల ప్రతి నిధులతో ప్రత్యేక సమా వేశం జరి గింది. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ రానున్న ఎన్నికల నేపథ్యంలో డివిజన్ పరిధిలో 44సమస్యాత్మక పోలింగ్ బూతులను గుర్తించినట్లు పేర్కొన్నారు.అంగవైకల్యం కలిగిన వారికి ఇంటి వద్దే ఓటు హక్కు వినియోగించుకునేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.ఎన్నికల నియమావళికి అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని సూచించారు.

రిటైర్డ్ ఉపాధ్యాయుడికి డాక్టరేట్



నవతెలంగాణ-బచ్చన్నపేట

బచ్చన్నపేట రిటైర్డ్ ఉపాధ్యా యునికి డాక్టరేట్ అవార్డు లభించ డంతో మండల ప్రజలు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. బుధ వారం రవీంద్ర భారతిలో జరిగిన ఆలూరి కల్చరల్ అండ్ సోషల్ ఆర్గనైజేషన్, ఫ్రెండ్ షిప్ మినిస్ట్రీస్ అండ్ తెలంగాణ భాషా సాంస్కృతిక భాషా సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన అవార్డుల కార్యక్రమంలో డాక్టర్ ఆఫ్ లేటరసి అవార్డు "డాక్టరేట్" బిరుదును ఇచ్చి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు ఉపాధ్యాయులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



చీటాకోడూరు రిజర్వాయర్ పరిశీలించిన కలెక్టర్

త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఆదేశం

నవ తెలంగాణ-జనగామ కలెక్టరేట్

చీటాకోడూరు రిజర్వాయర్ ను బుధవారం కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా డ్యాం ఆయకట్టు, తాగునీరు, తదితర వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే ధర్మసాగర్ రిజర్వాయర్ నుంచి ఆర్ఎస్ ఘనపూర్, అశ్వారావుపల్లి మీదుగా ఈ డ్యాం లోకి నీరు చేరుతుందని తెలిపారు. రిజర్వాయర్ (డ్యాం)కు సంబంధించిన మరమ్మతుల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా రిజర్వాయర్ కు చెందిన భూ సేకరణకు సంబంధించి 75 ఎకరాలు పరిశీలనలో ఉందన్నారు. త్వరలోనే క్షేత్రస్థాయిలో ఎస్ఆర్ఎస్పి అధికారులతో సమావేశం నిర్వహిస్తామని చెప్పారు. అనంతరం గండిరామారం రిజర్వాయర్ కు సంబందించిన పంపింగ్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ సుధీర్, ఈఈలు మంగిలాల్, రవి, ఏఈ రాజేష్, ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

పెరిక కార్పొరేషన్ ఏర్పాటు హర్షనీయం

నవతెలంగాణ-బచ్చన్నపేట

పెరిక కార్పొరేషన్ ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమని జనగామ జిల్లా పెరిక సంఘం అధ్యక్షులు ముత్తినేని వెంకటరమణ అన్నారు. బుధ వారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం తమన మరచి మోసం చేసిందని, ఏనాడు కార్పొరేషన్ ఏర్పాటుకు కషి చేయలేదని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన మూడు నెలల్లోనే కార్పొరేషన్ ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదించడం సంతోషించే విషయమని వెంకటరమణ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సంఘం తరఫున ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సందెల బాల సిద్దులు, జిల్లా యూత్ అధ్యక్షుడు మల్యాల హరినాథ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మాడిశెట్టి కష్ణమూర్తి, ముత్తినేని ఉపేందర్ తదితరులు ఉన్నారు.



కాంగ్రెస్‌తోనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి

ఆ పార్టీలో చేరిన ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు శివయ్య

నవతెలంగాణ-జఫర్‌గడ్

తెలంగాణ రాష్ట్ర అభివద్ధి కాంగ్రెస్ పార్టీతో సాధ్యమని, పార్లమెంటు ఎన్నికల్లో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని కాంగ్రెస్ నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మంచాల ఎల్లయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ బిక్షపతి, మాజీ ఎంపీపీ కట్ట మనోజ్‌రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు నూకల ఐలయ్య ఆధ్వర్యంలో పార్టీ సమావేశం జరిగింది. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఆరు గ్యారెంటీలకు ఆకర్షితులై బీఆర్ఎస్ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు శివయ్య, మాజీ సర్పంచ్ తాటికాయల బాబు, తమ్మడపల్లిజి, జఫర్‌గడ్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలను కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ముక్తారలి, ఎడ్ల వెంకటయ్య, మాజీ ఉపసర్పంచ్ అనిల్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని మహిళ మృతి

నవతెలంగాణ-జనగామ

ఆర్టీసీ బస్సు ఢీకొని కూరగాయలు అమ్ముకునే మహిళ మృతి చెందిన సంఘటన బుధవారం జనగామలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జనగామ జిల్లా కేంద్రం హైదరాబాద్ రోడ్ పోలీసు భరోసా కేంద్రం వద్ద లింగాల ఘన్పూర్ మండలం నాగారం గ్రామానికి చెందిన కూర గాయలు అమ్ముకునే గోనెల లక్ష్మి (45) రోడ్డు దాటు తుం డగా హైదరాబాద్ వైపుకు వెళుతున్న హను మకొండ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఢీకొంది. దీంతో అక్కడున్న వారు చికిత్స నిమిత్తం అక్కడ ఉన్నవారు స్థానిక జనగామ జిల్లా ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విష మించడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ ఆస్పత్రికి డాక్టర్లు పంపించారు. వైద్యం కోసం హైదరాబాద్‌కు తీసుకు వెళ్తుండగా మార్గమధ్యంలో లక్ష్మి మృతి చెందింది. మృతురాలికి ఒక కొడుకు, కూతురు ఉన్నారు. సంఘటనపై పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.



పద్మశాలీలు చైతన్యంగా ఉంటేనే గుర్తింపు

పార్లమెంట్ ఎన్నికల్లో అవకాశం కల్పించాలి

తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు వేముల బాలరాజు

నవతెలంగాణ-డెస్క్

పద్మశాలి కులస్తులు చైతన్యంగా ఉంటేనే భవిష్యత్తులో అన్ని రంగాల్లో రాణించవచ్చని, పార్లమెంటు ఎన్నికల్లో అన్ని పార్టీలు పద్మశాలి కులస్తులకు అవకాశం కల్పించాలని తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేముల బాలరాజు విజ్ఞప్తి చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో పద్మశాలీలు అత్యధికంగా ఉన్న స్థానాల్లో అవకాశం కల్పించాలని అన్ని పార్టీలకు కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. చేనేత కార్మికులు ఆత్మహత్య చేసుకోవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా నూతన కమిటీలు ఏర్పాటుతోపాటు సంఘం బలపేతానికి కషి చేస్తామని ఆయన వివరించారు.బడ్జెట్ సమావేశంలో పద్మశాలి కార్పొరేషన్ కు ప్రత్యేకంగా ప్రతి సంవత్సరం 25 వందల కోట్లు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. పద్మశాలి కార్మికులు గుర్తింపు కార్డులతో పాటు వారికి బ్యాంకు రుణాలు. అందించే ఆదుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి రాష్ట్ర నాయకులు సామల పరమేశ్వర్, క్యామ వెంకటరమణ, పరికిపండ్ల అశోక్, గద్దె వెంకటరామయ్య.. జనగామ జిల్లా ప్రచార కార్యదర్శి చింతకింది కష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

ముస్లింలు సుఖసంతోషాలతో ఉండాలి

ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే పల్లా



నవతెలంగాణ-జనగామ

ముస్లిం సోదరులు సుఖసంతోషాలతో జీవించాలని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ ఆవరణలో ఉన్న జామియా మసీద్ లో మైనారిటీ నాయకుల ఆధ్వర్యంలో రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకుని ఉపవాస దీక్ష చేస్తున్న ముస్లింల కోసం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే పల్లా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లింలకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విడిపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక అని అన్నారు. సర్వ మతసారం ఒక్కటేనని, మనుషులంతా సోదరా భావంతో ఉండాలన్నారు.. మసీద్‌కి సంబంధించిన నిర్మాణం కూడా నేనే చేపడుతానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పెద్దలు పాల్గొన్నారు.

నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తూ వారి మన్ననాలను పొందాలని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు.బుధవారం జిల్లా కేంద్రంలోని స్వర్ణ కళా మందిర్‌రోడ్, గణేష్‌వాడలో ఏర్పాటు చేసిన మను మెటర్నిటీ జనరల్ హాస్పిటల్ ను ఆయన ముఖ్య అతిధిగా హాజరై స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా హాస్పిటల్‌లో ఈసీజీ, జనరల్ వార్డు తదితర గదులను ప్రారంభించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిబంధనలు పాటిస్తూ తక్కువ ధరల్లో పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనగామ మున్సిపల్ చైర్ పర్సన్ పి జమున, జనగామ జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ కోఆర్డినేటర్ రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమాచారాన్ని మీడియా ద్వారా అందించాలి



జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషాషేక్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

పార్లమెంటు ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియా ద్వారా ప్రజలకు అందించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషాషేక్ అన్నారు. పార్లమెంటు ఎన్నికల షెడ్యూల్ వెలువడిన నేపథ్యంలో కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎంసీఎంసీ)ని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్‌తో కలిసి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్‌బాషాషేక్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియా కోసం అందుబాటులో ఉన్న సదుపాయాలను, ఎంసీఎంసీ పనితీరుకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియా సెంటర్ ద్వారా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు అందించాలని సూచించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ (ఎం.సి.ఎం.సి) ఏర్పాటు ద్వారా చెల్లింపు వార్తలను గుర్తించడం, పత్రికల్లో ప్రచురించిన రాజకీయ ప్రకటనలు అభ్యర్థి ఎన్నికల వ్యయంలో నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. శాటిలైట్ ఛానల్‌లు, కేబుల్ నెట్‌వర్క్‌లు, సోషల్ మీడియా, ఈ పేపర్‌లో ప్రకటనలు, బల్క్ ఎస్.ఎం.ఎస్, వాయిస్ మెసేజ్‌లు, ఇతర ఆడియో-వీడియో విజువల్ మీడియాలతో సహా రాజకీయ ప్రకటనలను ఎంసి.ఎం.సి నుంచి ముందస్తు అనుమతి పొందిన తర్వాత మాత్రమే విడుదల చేయాల్సి ఉంటుందని కలెక్టర్ వెల్లడించారు. సోషల్ మీడియాలో వచ్చే పోస్టులపై ప్రత్యేక దష్టి సారించాలన్నారు. ఎన్నికలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు మీడియా సహకారం అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జీ జిల్లా పౌర సంబంధాల అధికారి బండి పల్లవి, అడిషనల్ పౌరసంబంధాల అధికారి కె.శ్రీనివాస రావు, ఎం.సి.ఎం.సి బంద సభ్యులు శ్రీధర్ సురునేని, కన్న పరశురాములు, యూ.మణి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఖచ్చితంగా అమలుపరచాలి : కలెక్టర్

పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకుని మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ నిబంధనలను కఠినంగా అమలు పరచాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకుని మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ లో భాగంగా ఎఫ్.ఎస్.టి., ఎస్.ఎస్.టి.,వి.ఎస్.టి. టీమ్‌ల నిర్వహణ తీరును కలెక్టర్ సమీక్షించారు. ముందుగా ఎన్నికల విధులపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ నిర్వహించి అధికారులకు అవగాహన కల్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పై పూర్తి స్థాయిలో అవగాహన పొందితేనే కఠినంగా అమలు పరచ గలుగుతామన్నారు. ఫ్లైయింగ్ సర్వలేన్స్, స్టాటిస్టికల్ సర్వలేన్స్, వీడియో సర్వలేన్స్ బందాల పర్యవేక్షణ పటిష్టంగా ఉండాలన్నారు. ఒక రోజులో 24/7 గా 3 విడతలుగా విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు సమయపాలన తప్పనిసరిగా పాటించాలన్నారు. సి-విజిల్ యాప్ ద్వారా వచ్చిన ప్రతి ఫిర్యాదును స్వీకరించి రిజిస్టర్ లో నమోదు చేస్తూ చర్యలు తీసుకోవాలన్నారు. డబ్బు, మద్యం పంపిణీ అవుతున్నట్లు, అక్రమంగా తరలిస్తున్నట్లు నిర్ధారించుకున్న తర్వాతనే వారిపై కఠిన తరంగా వ్యవహరిస్తూ ఎఫ్.ఐ.ఆర్. బుక్ చేయాలన్నారు. ఎన్నికలలో ప్రతి ఒక్కటీ సూక్ష్మ స్థాయిలో పరిశీలన జరగాలన్నారు. ఎన్నికల విధులలో నిర్లక్ష్యం తగదని, ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్, రెవిన్యూ అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్, జనగామ, ఘన్పూర్ (స్టేషన్) ఆర్డీఓలు కొమరయ్య, వెంకన్న , జడ్పి సి.ఈ.ఓ. అనిల్ కుమార్, కలెక్టరేట్ ఏ.ఓ.రవీందర్, ఎలక్షన్ పర్యవేక్షకుడు శ్రీనివాసరావు ఈ.డి.ఎం.దుర్గా రావు, ఎఫ్.ఎస్టీ, ఎస్.ఎస్టీ, వి.ఎస్టీ బందాల అధికారులు పాల్గొన్నారు.

పోషకాహారంపై అవగాహన



నవతెలంగాణ-గూడూరు: మండలంలోని జగ నాయకులగూడెం, పడమటి తండా, సీతానాగారం గ్రామపంచాయతీ పరిధిలోని పలు అంగన్వాడీ కేంద్రాలలో బుధవారం పోషక పక్వాడ కార్యక్రమాలను ఆయా అంగన్వాడి కార్యకర్తలు నిర్వహించారు. కార్యక్రమంలో బాలింతలకు శ్రీమంతాలు, పిల్లలకు అక్షరాభ్యాసం చిరుధాన్యాల ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. ఆయా కార్యక్రమాల్లో సూపర్వైజర్లు రాజేశ్వరి, విజయ కుమారి, అనిత, కోఆర్డినేటర్ చైతన్య, ఆయా అంగన్వాడీ టీచర్లు భారతి, అనూష, సరోజ, భారతి, మంజుల, పిచ్చమ్మ, చంద్రమూతీ, నాగమణి, మంజుల, లక్ష్మీదేవి, లక్ష్మీ, పూలమ్మ, కమల, శ్రీలత, రజిత, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

కేసముద్రం రూరల్ : మండల కేంద్రంలోని కేసముద్రం విలేజ్ క్లస్టర్ నుంచి అంగన్వాడి టీచర్ల ఆధ్వర్యంలో పోషణ పౌష్టికాహారం పక్ష వారోత్సవాలను కేసముద్రం విలేజ్ గ్రామపంచాయతీ భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలకు అన్నప్రాసన, గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. అనంతరం పౌష్టికాహారంపై అవగాహన కల్పించాలిరు. కార్యక్రమంలో డీఎల్పిఓ గంగాభవాని, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సువర్ణ, మధుసాగర్, రజిని, లలిత, నిర్మల, వసంత, నాగేంద్ర, వెంకటలక్ష్మి, ఏఎన్ఎంలు అంగన్వాడీలు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలి

మున్సిపల్ చైర్‌పర్సన్ సెగ్గం వెంకటరాణి సిద్దు



నవతెలంగాణ-భూపాలపల్లి

భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు తమకున్న ఆస్తి పన్నులను పూర్తిగా చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి సహాయ సహ కారాలు అందించాలని మున్సిపాలిటీ చైర్ పర్సన్ సెగ్గం వెంకటరాణి సిద్దు కోరారు. బుధవారం ఆమె విలేక రులతో మాట్లాడుతూ ... భూపాల పల్లి మున్సిపాలిటీ పరిధిలో మొండి బకాయి దారులు ప్రభుత్వం అందించిన 90 శాతం వడ్డీ మాఫిని సద్వినియోగం చేసుకొని మిగిలిన బకాయిలను చెల్లించాలని అన్నారు. మున్సిపాలిటీ అభివద్ధితో పాటు మున్సి పాలిటీలో పనిచేస్తున్న కార్మికులకు సిబ్బందికి నెల నెల వేతనాలు చెల్లిస్తూ, మున్సిపాలిటీలో ఇతరత్నమైన కార్యక్రమాలు క నిర్వహించాలంటే క్రమం తప్పకుండా మున్సిపాలిటీ పరిధిలోని బకాయిదారులు వెంటనే తమకున్న పన్నులను చెల్లించి మున్సిపాలిటీ అభివద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు.

ఆలయ అభివృద్ధికి రూ.5లక్షల విరాళం



నవతెలంగాణ-గార్ల

మండలంలోని గోపాలపురం గ్రామానికి చెందిన బత్తుల నాసరయ్య-అనసూర్యల కుమారుడు బత్తుల సత్యనారాయణ యూఎస్ఎస్‌లో ఉద్యోగ రీత్యా స్థిరపడ్డాడు. తన సొంత గ్రామంలో ఆంజనేయస్వామి, తిరుపతమ్మ దేవాలయం ధ్వజస్థంబాల ప్రతిష్టాపనకు, ముత్యాలమ్మ గుడి చుట్టూ ప్రహరీ నిర్మాణం కోసం రూ.5లక్షల రూపా యలను విరా ళంగాం అంద జేశారు. ఖండతరాలు దాటినా ఆయనకు జన్మించిన ఊరు, తల్లి దండ్రులను మరవరాదనే నానుడిని మరోసారి నిజం చేస్తూ సొంత గ్రామంలో దేవాలయాల అభివద్ధికి భారీగా విరాళం అందజేయడంతో సత్యనారాయణకు, అతని కుటుంబ సభ్యులకు, అందుకు సహకరించిన మాజీ ఎంపీటీసీ తెల్లబోయిన వెంకటరమణకు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ధనియాకుల రాజకుమారి, గామపెద్దలు కుర్రి హనుమంతరావు, మట్టపల్లి వీరభద్రం, ధనియాకుల రామారావు, మాజీ ఉప సర్పంచ్ బొబ్బ ఉపేందర్‌రెడ్డి, జి. శంకర్, ఇమ్మడి గోవింద్, ఐ శంకర్, గోళ్ల గణేష్, జె మహేష్, బొబ్బ ఉపేందర్, జడ శ్రీను, వెంకన్న ,చిర్రా శ్రీను,వై ఉపేందర్, గ్రామ యూత్, గ్రామ ప్రజలు ఉన్నారు.



మంత్రి పొంగులేటిని కలిసిన వైస్ ఎంపీపీ

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గహ నిర్మాణ శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ పొంగులేటి శ్రీనివాసరెడ్డిని బుధవారం వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి చేరిన అనంతరం మొదటి సారిగా మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా అభినందనలు తెలుపుకున్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



పీడీఎస్ బియ్యం స్వాధీనం

నవతెలంగాణ-బచ్చన్నపేట

అక్రమంగా రవాణా చేస్తున్న ఆరు క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని పట్టుకున్నట్టు ఎస్సై అంకుల సతీష్ తెలిపారు. బుధవారం హెడ్‌కానిస్టేబుల్ నర్సిరెడ్డి తన సిబ్బందితో బచ్చన్నపేటలో పెట్రోలింగ్ చేస్తుండగా అక్రమంగా పీడీఎస్ బియ్యం రవాణా చేస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు టాటాసుమో వాహనాన్ని స్వాధీనం చేసుకుని డ్రైవర్ గుగులోతు శంకర్‌పై కేసు నమోదు చేసినట్టు ఎస్సై తెలిపారు.

వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులు

నవతెలంగాణ-లింగాలఘనపురం

లోకసభ ఎన్నికల కోడ్ దష్ట్యా మండలంలోని జీడికల్ గ్రామంలో మోత్కూరు-ఆలేరు ప్రధాన రహదారి పై ఏర్పాటు చేసిన ప్రత్యేక చెక్ పోస్ట్ వద్ద బుధవారం రాత్రి పోలీసు వారు తనిఖీ లు చేపడుతున్నారు.ఈ సందర్భంగా ఎస్ఐ రాజు మాట్లాడుతూ లోకసభ ఎన్నికల నిబంధనలను ఎవరైనా ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



పిల్లలకు పౌష్టికాహారం అందించాలి

నవతెలంగాణ-బచ్చన్నపేట

పిల్లలకు పోషక ఆహారం అందించాలని సూపర్వైజర్ మనోహర అన్నారు. బుధవారం మండలంలోని గోపాల్ నగర్ గ్రామంలో ని అంగన్వాడీలో పోషక పక్వాడ (పోషణ పక్షం)లో భాగంగా ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా గర్భిణీలు, బాలింతలు కిశోర బాలికలకు పిల్లలకు పోషకాహారం అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు లక్ష్మి, హెల్పర్లు అంబవ్వ బాలింతలు పాల్గొన్నారు.

సేవాదళ్ జిల్లా కార్యదర్శిగా సోమనారాయణ



నవతెలంగాణ-జఫర్‌గడ్

మండల కేంద్రానికి చెందిన మామిడాల సోమనారాయణ జనగామ జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ కార్యదర్శిగా నియమించినట్లు ప్రకటన విడుదల చేశారు. నా ఎన్నికకు సహకరించిన స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ సింగపురం ఇందిరా, స్టేషన ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ బిక్షపతి ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో అందరిని సమీకరించి కాంగ్రెస్ పార్టీ గెలుపుకు సహకరిస్తానని తెలిపారు.



ఎన్నికల నియమావళి పకడ్బందీగా అమలు చేయాలి

జయశంకర్-భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

నవతెలంగాణ-భూపాలపల్లి

ఎన్నికల నియావళిని జిల్లాలో కట్టుదిట్టంగా అమలు చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే అన్నారు. బుధవారం జిల్లా పోలిస్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాలులో పోలిస్ అధికారులతో రానున్న లోక్ సభ ఎన్నికల నిర్వహణ కోసం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సమస్యాత్మక, సున్నితమైన పోలింగ్ కేంద్రాలపై దృష్టి సారించాలన్నారు. కాళేశ్వరంలో అంతర్ రాష్ట్ర చెక్ పోస్టతో పాటు, నాలుగు అంతర్ జిల్లా చెక్‌పోస్టులు ఏర్పాటు చేశామని అన్నారు. అందులో వుండే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, వారికి మౌలిక వసతులు తాగునీరు, రాత్రి సమయాల్లో సిబ్బంది కనిపించేలా లైటింగ్, రోడ్డుపై వచ్చే వాహన దారులకు కనిపించేలా రిఫ్లెక్టింగ్ జాకెట్లు ధరించి విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. చెక్ పోస్టుల వద్ద వాహన తనిఖీలు క్షుణ్ణంగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు.పోలింగ్ కేంద్రాలన్నిటిని సంబంధిత స్టేషన్ల అధికారులు స్వయంగా పరిశీలించాలన్నారు. ఎటువంటి ఉల్లంఘనైనాసరే సంబంధిత సెక్షన్ల ఆధారంగా కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలన్నారు. పార్లమెంట్ ఎన్నికలను పారదర్శకంగా నిష్పక్షపాతంగా సమర్ధవంతంగా, ప్రశాంతంగా నిర్వర్తించేందుకు జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో భూపాలపల్లి అదనపు ఎస్పీ (ఆపరేషన్) భుజంగరావు, కాటారం డిఎస్పి రామ్మోహన్ రెడ్డి, వర్టికల్ డిఎస్పి నారాయణనాయక్ పాల్గొన్నారు.

విద్యార్థిని దత్తత తీసుకున్న రెడ్ ఫౌండేషన్

నవతెలంగాణ-బయ్యారం



మండలంలోని అల్లిగూడెం గ్రామ నివాసి ధార రాజకుమార్ అకాల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న రెడ్ ఫౌండేషన్ ఫౌండర్స్ బుధవారం ఆ గ్రామానికి వెళ్లి అతని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా రాజకుమార్ కొడుకును ఫౌండేషన్ దత్తత తీసుకుని చదువు, ఆరోగ్య విషయంలో బాధ్యత తీసుకుంటామని హామీ ఇచ్చింది. ఈ కార్యక్రమంలో రెడ్ ఫౌండేషన్ ఫౌండర్స్ బోడ గన్నా, భూక్యా రవి, ఇస్లావత్ నరేష్, రాజకుమార్, స్నేహితులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సీతానాగారం గ్రామస్తుడికి డాక్టరేట్

నవతెలంగాణ-గూడూరు



మండల కేంద్రంలోని సీతానగరం గ్రామా నికి చెందిన రాగిడి రణధీర్‌రెడ్డి రాజస్థాన్ రాష్ట్రం లోని ప్రఖ్యాతిగాంచిన కెరియర్ పాయింట్ యూని వర్సిటీ నుండి డాక్టరేట్ అందుకున్నారు. నర్సంపేట పట్టణంలోని బాలాజీ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫె సర్‌గా విధులు నిర్వహిస్తూ తల్లిదండ్రులను కోల్పోయి విధి వక్రించిన మొక్కవోని ఆత్మ విశ్వాసంతో రాజస్థాన్ రాష్ట్రంలోని ప్రఖ్యాతిగాంచిన కెరియర్ పాయింట్ యూనివర్సిటీలో విద్యుత్ విభాగంలో పవర్ ఎలక్ట్రానిక్స్ సబ్జెక్టుకు సంబంధించిన ఇన్ అవర్ సాఫ్ట్ స్టిచ్చింగ్ ఫుల్ బ్రిడ్జ్ డిసి టు డి సి కన్వర్టర్ యూజింగ్ పల్స్ మోడ్లేషన్‌కు సంబంధించిన రీసెర్చ్ విభాగంలో తమిళనాడుకు చెందిన ప్రముఖ విద్యావేత్త డాక్టర్ ఎస్ మణికందన్ ఆధ్వర్యంలో యూనివర్సిటీ బాధ్యులు రాగిడి రణధీర్‌రెడ్డికి డాక్టర్ పట్టా అందజేశారు. సందర్భంగా గ్రామస్తులు రణధీర్‌రెడ్డి ని అభినందించారు.



ఓటర్లు ప్రలోభాలకు లొంగొద్దు : ఏపీఎం

నవతెలంగాణ-పెద్దవంగర

రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఏపీఎం రమణాచారి, పెద్దవంగర నోడల్ హెచ్ఎం బుధారపు శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి 'తెలంగాణ ఓటర్ సంకల్ప పత్రాన్ని' ఆవిష్కరించారు. ఓటర్లలో చైతన్యం తీసుకురావడానికి రాష్ట్ర ఎన్నికల సంఘం ర్యాలీలు, అవగాహనా సదస్సులతో పాటుగా ఎన్నో కార్యక్రమాలు చేపడుతుందని, అందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఐదో తరగతి నుండి పదో తరగతి చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులతో ఓటు వేయించడానికి 'తల్లిదండ్రుల సంకల్పపత్రం' పేరిట ఏర్పాటు చేసిన కరపత్రాలను విద్యార్థులకు అందజేశారు. వాటిపై తల్లిదండ్రుల సంతకాలు తీసుకుని తిరిగి జిల్లా విద్యాధికారికి అందించారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజలింగం, సదయ్య, అంజయ్య, యాకయ్య, శ్రీధర్, షౌకత్ అలీ, విజయ్ కుమార్, శ్రీనివాస్, వెంకన్న, సువర్ణ, హైమ, కరుణ తదితరులు పాల్గొన్నారు.



ప్రారంభమైన కొమ్మలమ్మ జాతర

నవతెలంగాణ-గంగారం/కొత్తగూడ

వాసం వంశీయుల ఇలవేల్పు అయిన కొమ్మలమ్మ జాతర బుధవారం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. వాసం నాగయ్య ఇంటి వద్ద నుంచి మెత్తి పాన్పు తెచ్చుట, మధ్యాహ్నం నాలుగు గంటలకు దేవతకు బేడ మీద ఎదురు ఆట కోడిని వాసం వీరస్వామి చేతుల మీదుగా ఎదిరించి మొక్కడం, సాయంత్రం 6:30కు కొమ్మలమ్మ దేవత గద్దెకు వచ్చుట, బండ్లు తిరుగుట, దైవదర్శనం, జాగారాలు, 21గురువారం ఉదయం కోనాపురం నుండి వనం తెచ్చుట ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. సాయంత్రం ఐదు గంటలకు కళ్యాణోత్సవం, అగ్నిగుండాలు దాటుట, భక్తులు మొక్కులు చెల్లించడం, 22శుక్రవారం తెల్లవారుజామున దేవతకు హారం పెట్టుట, తెల్లవారుజామున ఉదయం ఆరు గంటలకి దేవత వన ప్రవేశం చేయడం జరుగుతుందని కొమ్మలమ్మ జాతర నిర్వహణ కమిటీ సభ్యులు తెలిపారు.



సొసైటీ అభివృద్ధికి నిరంతర కృషి

సొసైటీ చైర్మన్ చల్లా లింగారెడ్డి

నవతెలంగాణ-గూడూరు

ప్రాథమిక సహకార సంఘం సొసైటీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నట్లు చైర్మన్ చల్లా లింగారెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని సొసైటీ కార్యాలయంలో మహాజన సభ బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ లింగారెడ్డి మాట్లాడుతూ గత జూన్ నుండి మార్చి 19 వరకు ఎస్ఏఓ లోన్లు 6కోట్ల 69లక్షల రుణాలను రెన్యువల్ చేసినట్లు తెలిపారు 130మంది రైతులకు కోటి నాలుగు లక్షల రూపాయలు రుణాలు అందజేశామని, సంఘంలో మొత్తం 1393 మంది రైతులు సిఏఓఎల్‌టి రుణాలు 7కోట్ల87లక్షల పరపతి వ్యాపారం నిర్వహించామని పేర్కొన్నారు ఖరీఫ్, రబీ సీజన్లలో 828 మంది రైతుల నుంచి కోటి 24 లక్షల 743 బస్తాలు కొనుగోలు చేసి 10 కోట్ల 42లక్షల విలువగల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు. సంఘానికి సంబంధించిన పనులు లావాదేవీలను క్షుణ్ణంగా వివరించారు. సంఘ అభివృద్ధి కోసం సహకార సంఘ సభ్యులు రైతుల సహకారంతో ముందుకు వెళ్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీబీబ్యాంక్ చైర్మన్ చైతన్య, ఉపాధ్యక్షులు వేం శ్రీనివాస్‌రెడ్డి, డైరెక్టర్లు రమేష్, మల్లేష్, పాషా, జైపాల్, వెంకట్‌రెడ్డి, యాకయ్య, సంతోష్ ,బాల్య, కష్ణ, ఏకాంబరంలు పాల్గొన్నారు.




జాతీయ స్థాయి బేస్‌బాల్ పోటీలకు ఎంపిక

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

జాతీయస్థాయి జూనియర్స్ బేస్ బాల్ పోటీలకు కేసముద్రం మండలం కల్వల మోడల్ స్కూల్‌కు చెందిన విద్యార్థినులు ఎంపికైనట్లు బేస్‌బాల్ అసోసియేషన్ జిల్లా సెక్రెటరీ కల్లూరి ప్రభాకర్‌రావు తెలిపారు. ఇటీవల కరీంనగర్‌లో జరిగిన సెలక్షన్ ట్రైల్స్‌లో అత్యంత ప్రతిభ కనబరిచిన కల్వల మోడల్ స్కూల్ విద్యార్థినులు ధరావత్ అజంత, బానోతు శ్రావణి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. విద్యార్థులు ఈ నెల 21నుంచి పంజాబ్ రాష్ట్రంలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఎంపికైన క్రీడాకారులను సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పుప్పాల సంజీవ రావు, సెక్రటరీ సమ్మెట ప్రేమ్‌కుమార్, బేస్‌బాల్ అసోసియేషన్ బాధ్యులు ఆవారి శ్రీనివాస్, ఫిజికల్ డైరెక్టర్ పద్మావతి, కల్వల మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ టీబీ రూపాస్, పాఠశాల పీఈటి లలిత అభినందించారు.

యూరియా కొరత సృష్టిస్తే చర్యలు తప్పవు

జిల్లా వ్యవసాయాధికారి అభిమన్యుడు

నవతెలంగాణ-పెద్దవంగర



జిల్లాలో యూరియా కొరత లేదని, ఎవరైనా కత్రిమ కొరత సృష్టించి, అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయాధికారి అభిమన్యుడు హెచ్చరించారు. బుధవారం మండలంలోని చిట్యాల, పెద్దవంగర, పోచంపల్లి గ్రామాల్లోని పలు ఎరువుల దుకాణాలను మండల వ్యవసాయాధికారి కుమార్‌యాదవ్‌తో కలిసి ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. పలు రికార్డులను, ఎరువుల ధరల పట్టికలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో రైతులకు అవసరమైన యూరియాతో పాటు, అన్ని రకాల ఎరువులను అందుబాటులో ఉంచుతున్నామని చెప్పారు. ప్రైవేటు డీలర్ల వద్ద కూడా యూరియా రైతులకు అందుబాటులో ఉండేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రైవేటు డీలర్లు యూరియా కత్రిమ కొరత సష్టించినా, ఎమ్మార్పీ ధర కంటే అధిక ధరలకు విక్రయించిన కఠిన చర్యలు తప్పవన్నారు. ఎరువుల దుకాణాల్లో తప్పనిసరిగా ధరల పట్టికలను ఏర్పాటు చేయాలన్నారు. ఎరువులు కొనుగోలు చేసిన రైతులకు వెంటనే బిల్లులు ఇవ్వాలన్నారు. మండలంలోని రైతులకు యూరియా కొరత లేదని, యూరియా గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. రైతుల ఆధార్ వివరాలను నమోదు చేయకుండా ఎరువుల విక్రయాలు చేపట్టరాదని ఆదేశించారు.

వినూత్నంగా ఆస్తి పన్ను వసూళ్లు

గులాబీ పూలు ఇచ్చి ఇంటి పన్ను అడుగుతున్న సిబ్బంది
వందశాతం పన్ను వసూలు చేయడమే లక్ష్యం
మున్సిపల్ కమిషనర్ పి. శాంతికుమార్

నవతెలంగాణ-తొర్రూరు



మున్సిపాలిటీకి ప్రధాన ఆదాయ వనరు అయిన ఆస్తి పన్ను వంద శాతం వసూలు చేయడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నామని మున్సిపల్ కమిషనర్ పి.శాంతికుమార్ అన్నారు. బుధవారం పట్టణంలో పేరుకుపోయిన బకాయి వసూళ్లలో భాగంగా కొన్నింటిని సీజ్ చేశామని, డప్పు చప్పుళ్లతో ఇంటింటికి తిరుగుతూ గులాబీ పూలు ఇచ్చి పన్నులు చెల్లించాలని వినూత్నంగా వసూలు చేస్తున్నట్టు తెలిపారు. అనంతరంకమిషనర్ మాట్లాడుతూ పన్ను చెల్లించని సముదాయాలను సీజ్ చేసినట్టు తెలిపారు. మున్సిపల్ శాఖ ఆస్తి పన్నుపై అధిక మొత్తంలో పెనాల్టీపై 90వాతం మినహాయింపు ఇస్తున్నందున అందరూ ఉపయోగించుకొని పేరుకుపోయిన తమ ఆస్తి పన్నులను సకాలంలో చెల్లించి లబ్ది పొంది పట్టణ అభివద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ కట్ట స్వామి, హెల్త్ అసిస్టెంట్ రాజు, వార్డ్ ఆఫీసర్లు దేవేందర్, పట్టాభి, నవీన్, ఉపేంద్ర, రేణుక, బిల్ కలెక్టర్లు శంకర్, యాకయ్య, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య సిబ్బంది సమయ పాలన పాటించాలి

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కళావతిబాయి

నవతెలంగాణ-మరిపెడ



వైద్య సిబ్బంది సమయ పాలన పాటించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కళావతిబాయి అన్నారు. బుధవారం మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఫార్మసీ, లేబర్ రూమ్, వార్డులు రిజిస్టర్‌ను పరిశీలించారు. ఆస్పత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందిని ఆదేశించారు. హాస్పటల్ పరిధిలో పని చేస్తున్న ఉద్యోగులు సమయ పాలన పాటించాలన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా డాక్టర్ కళావతి బాధితులు చేపట్టిన తర్వాత మొదటిసారిగా మరిపెడకు వచ్చిన సందర్భంగా సిబ్బంది ఆమెకు శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్‌గా 9ఏండ్లుగా పని చేసారని సిబ్బంది శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ మానస, సిహెచ్ఓ శాంత రాణి, ఇంచార్జి డిపిహెచ్ఎన్ మంగమ్మ, సూపెర్వైసోర్ కష్ణ, సుధాకర్, సుదర్శన్,ఆప్తాల్మిక్ ఆఫీసర్ బాలాజీ, సరళ, సోములు తదితరులు పాల్గొన్నారు.

నోటి శుభ్రతతో ఆరోగ్య సమస్యలు దూరం



డిప్యూటీ డీఎంహెచ్ఓ మురళీధర్

నవతెలంగాణ-తొర్రూరు

నోటి శుభ్రతతో పలు ఆరోగ్య సమస్యలను అరికట్టవచ్చని డిప్యూటీ డీఎం హెచ్ఓ గుండాల మురళీధర్ తెలిపారు. వరల్డ్ హెల్త్ డేను పురస్కరించుకొని దంత వైద్యురాలు డాక్టర్ మీరాజ్ ఆధ్వర్యంలో బుధవారం డివిజన్ కేంద్రంలోని అంబేద్కర్‌నగర్ ప్రాథమిక పాఠశాలలో నోటి ఆరోగ్యంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతిగా పండ్లు తోమడం, నాలుక మీద టంగ్ క్లీనర్‌తో శుభ్రం చేయడం ద్వారా నోటికి ఉపయోగపడే బ్యాక్టీరియాలు నశించిపోతాయని సూచించారు. దంతాలపై పాచి పెరగకుండా చూసుకోవాలని, దంతాలకు సంబంధించిన సమస్యలొస్తే దంత వైద్యున్ని సంప్రదించాలన్నారు. అనంతరం డాక్టర్ మీరాజ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దంతాల శుభ్రత పాటించాలని, లేదంటే వ్యాధులు సంక్రమిస్తాయన్నారు. దంత వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి ఆరు నెలలకోమారు దంత వైద్యున్ని సంప్రదించి పుచ్చుపళ్లు రాకుండా నివారించుకోవాలన్నారు. నోటిశుభ్రత పాటించకపోతే నోటి క్యాన్సర్, చిగుళ్ల వ్యాధి వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు. అనంతరం విద్యార్థులకు బ్రష్, పేస్టులు అందించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ జ్వలిత, డాక్టర్ ప్రియాంక, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం రాజసుకన్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జీవ వైవిధ్య పరిరక్షణకు కృషి చేయాలి

మండల నోడల్ హెచ్ఎం బుధారపు శ్రీనివాస్
ఘనంగా పిచ్చుకల పరిరక్షణ దినోత్సవం

నవతెలంగాణ-పెద్దవంగర



జీవవైవిధ్యం పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మండల నోడల్ హెచ్ఎం బుధారపు శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఎర్త్ లీడర్స్ గైడ్ టీచర్ శ్రీధర్ ఆధ్వర్యంలో ప్రపంచ పిచ్చుకల పరిరక్షణ దినోత్సవాన్ని బుధవారం మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మార్చి 20న ప్రపంచ పిచ్చుకల పరిరక్షణ దినోత్సవాన్ని జరుపుకుంటామని తెలిపారు. రోజు రోజుకు అంతరించిపోతున్న పిచ్చుకల పరిరక్షణకు కృషి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఇంటింటికి పిచ్చుక గూళ్లను, వరి కంకుల గుత్తులు ఏర్పాటు చేయాలని, వేసవిలో పక్షులకు ఆహారం, నీరు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. కాగా విద్యార్థులచే పిచ్చుక గూళ్లను ఏర్పాటు చేసి, పిచ్చుకల పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజలింగం, సదయ్య, టఖీం పాషా, యాకన్న, అంజయ్య, వెంకన్న, గౌరీ శంకర్, విజయ్ కుమార్, షౌకత్ అలీ, శ్రీనివాస్, సువర్ణ, కరుణ, హైమ పాల్గొన్నారు.

నామమాత్రంగా సోషల్ ఆడిట్

గుట్టుచప్పుడు కాకుండా తనిఖీ
ఆందోళనలో ఉపాధి హామీ కూలీలు

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ 2022-2023గాను మండలంలో 29 గ్రామాలలో 3కోట్ల25లక్షల రూపాయల పనులపై సామాజిక తనిఖీ చేపట్టారు. మండల పరిషత్ కార్యాలయంలో మూడు రోజులుగా తనకి బందానికి సంబంధిత రికార్డులతో పటు వారికి శిక్షణ ఇచ్చి మంగళవారం గ్రామాల్లోని ఉపాధి హామీ పనులపై బుధవారం నుండి తనిఖీ చేస్తున్నారు. అయితే మండలంలోని సోమవారం గుర్తురు అమ్మపరం కంటయపాలెం చీకటియపాలెం చెర్లపాలెం తదితర 14గ్రామపంచాయతీలో నిర్వహించే తనిఖీల్లో భాగంగా సోషల్ ఆడిట్ సిబ్బంది ఎస్ఆర్పీ డిఆర్పీలు గుట్టు చప్పుడు కాకుండా తనిఖీలు నిర్వహిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఆయా గ్రామాల్లో ప్రజలెవరికీ సోషల్ ఆడిట్ సిబ్బంది అని తెలియకుండా తనిఖీ చేపడుతున్నారు. అయితే కొంతమంది ఉపాధి కూలీలు ఈజీఎస్ సిబ్బందిపై ఆరోపణలు చేసినప్పటికీ పట్టించుకోకుండా నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ తనిఖీలు చేపట్టడంపై ఉపాధి కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు సోషల్ ఆడిట్ బృందాలకు అవగాహన కల్పించి ఉపాధి కూలీల ఆరోపణలను సైతం పరిగణలోకి తీసుకోవాలని కోరుతున్నారు.



ఇటుక బట్టీల నిర్వహణ నిలిపేయాలి

మరిపెడ పట్టణవాసుల డిమాండ్

నవతెలంగాణ-మరిపెడ

మరిపెడ పట్టణ శివారులో 365 జాతీయ రహదారి పక్కన పచ్చని పంట పొలాల నడుమ నిబంధనలకు విరుద్ధంగా వ్యాపార ఆపేక్షతో స్థానికేతరులు వ్యవసాయ క్షేత్రాలను లీజుకు తీసుకొని అక్రమంగా ఇటుకల తయారీ బట్టీలను నిర్వహిస్తున్నారని, దాన్ని నివారించాలని డిమాండ్ చేస్తూ బుధవారం పట్టణ ప్రజలు మున్సిపల్ కమిషనర్, తహసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడచిన దశాబ్దకాలంగా సదరు నిర్వాహకులు తొలుత ఒకటి రెండు బట్టీలతో ప్రారంభించిన వారి వ్యాపారం ప్రస్తుతం పదుల సంఖ్యలో ఏకకాలంలో తయారు చేసి వరిపొట్టు, కలప వినియోగించి బట్టీలను కాల్చుచున్నారని ఆరోపించారు. దీంతో రహదారిపై పొగ, బూడిద కమ్ముకొని వాహనదారులు ప్రమాదాలకు గురి అవుతున్నారని పేర్కొన్నారు. పలుమార్లు స్థానిక అధికారులకు ఈ విషయం విన్నవించుకున్నా రాజకీయ ఒత్తిడులతో పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై వెంటనే సంబంధిత అధికారులు స్పందించి సమగ్ర విచారణ జరిపి ఇటుకబట్టీల తయారీ కేంద్రాలను తొలగించేలా తగు చర్యలు తీసుకొనగలరని వారు కోరారు.



అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి

సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డికి వినతి

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండల అభివద్ధికి నిధులు మంజూరు చేయాలని బీఆర్ఎస్, సీపీఐ(ఎం), సీపీఐ, బీఆర్ఎస్, బీజేపీ నాయకులు హైదరాబాద్‌లో సీఎం సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. కేసముద్రం స్టేషన్ బస్టాండ్ నిరుపయోగంగా ఉన్నందున ఆధునీకరించాలని కోరారు.ఉప్పరపల్లిలోని వట్టివాగు నుండి సబ్బికుంట చెరువుకి, ఊర చెరువుకు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీటి సరఫరా చేసి భూగర్భ జలాలను పెంపొందించాలన్నారు. అమ్మినాపురంలో ప్రవేట్ బిల్డింగ్‌లో ఉన్న బీసీ వెల్ఫేర్ హస్టల్(జ్యోతిరావుపూలే)కు సొంత భవన నిర్మాణం కోసం నిధులు విడుదల చేసేందుకు కృషి చేయాలని కోరారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. వీటితో పాటు మండల ప్రజలకు అవసరమయ్యే అన్ని రకాల మౌళిక సదుపాయాలు కల్పించాలని వారు వేం నరేందర్‌రెడ్డికి విన్నవించారు. కార్యక్రమంలో మారుతినేని పాపారావు(సీపీఐ(ఎం)) చొప్పరి శేఖర్ (సీపీఐ), పోదిల నరసింహారెడ్డి (బీజేపీ) ముత్యాల శివకుమార్(బీఆర్ఎస్), గుగులోత్ వీరునాయక్ (బీఆర్ఎస్), చిదురాల వసంతరావు (కాంగ్రెస్) తదితరులు పాల్గొన్నారు.



సమాజాన్ని అధ్యయనం చేయాలి

నవతెలంగాణ-గంగారం/కొత్తగూడ

విద్యార్థులు మార్కుల కోసం కాకుండా సమాజాన్ని చదవాలని కొత్తగూడ ఎస్సై దిలీప్ అన్నారు. మంగళవారం రాత్రి మండలంలోని సాదిరెడ్డిపల్లి గ్రామంలో మూఢనమ్మకాలు, మంత్రాలు, గుట్కా మద్యం అమ్మకాలపై జాగతి పోలీస్ కళాజాత బందం ఆధ్వర్యంలో కళాజాతా నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న ఎస్సై దిలీప్ మాట్లాడుతూ విద్యార్థులు యువకులు, మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా చదువుకు బానిసలు కావాలని అలా చదువుకున్నప్పుడే భవిష్యత్తు నిర్మాతలవుతారని అన్నారు. చదివే అన్నిటికీ కీలకమన్నారు. సమాజంలో పోలీసుల కీలకమని ప్రజలకు అండగా రక్షణగా పోలీసులు ఉన్నారన్నారు. ప్రాణాలకు హాని కలిగించే గుట్కా నమలడం, మద్యం సేవించి హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం మానుకోవాలని సూచించారు. అపరిచిత వ్యక్తులకు ఆశ్రయం కల్పించొద్దని, అలాంటి వారు ఎవరైనా కనిపిస్తే తమకు సమాచారం అందించాలని చెప్పారు. కార్యక్రమంలో కళాజాత బందం సభ్యులు, పోలీస్ కానిస్టేబుల్స్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి సహకరించాలి

సత్యనారాయణ స్వామి ఆలయ అభివద్ధి కన్వీనర్ చీదర వీరన్న

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు పట్టణంలోని కేవీబి నగర్‌లో ఉన్న శ్రీ హరిహర క్షేత్రం అయ్యప్ప ఆలయ ప్రాంగణంలో నెలకొని ఉన్న శ్రీ రమా సత్య నారాయణస్వామి ఆలయ అభివద్ధి కన్వీనర్‌గా చీదర వీరన్నను నియమించినట్టు హరిహర క్షేత్రం ఆలయ నిర్వహణ కమిటీ బాధ్యులు దారం ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఆలయంలో వ్రతములు ప్రత్యేక పర్వదినం లైన కార్తీక, శ్రావణ మాసంలో, శుభదినంలలో వ్రతములు, పూజలు చేసుకుని స్వామి వారి కపకు పాత్రులు కావాలని సూచించారు.

విరాళాలు అందించే దాతలు 9866662075, 9908234657 లలో సంప్రదిం చాలని సూచించారు. కార్యక్రమంలో దారం ప్రసాద్, వల్లపు మధు, కాంతలా సోమిరెడ్డి, ఇమ్మడి రాంబాబు, వనమాల సురేష్, మాశెట్టి అశోక్, తల్లాడ హీరాధర్, బిజ్జాల వెంకటరమణ, రేగురి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి..

నవతెలంగాణ-చిట్యాల



రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని జెడ్పీ సీఈవో విజయలక్ష్మి స్వీప్ నోడల్ అధికారి నాగేశ్వరరావు అన్నారు. బుధవారం మండలంలోని జూకల్ ప్రభుత్వ పాఠశాలలో 8వ, 9వ తరగతి విద్యార్థులకు స్వీప్ కార్యక్రమమం లో భాగంగా ఓటు హక్కు నమోదు, వినియోగం ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. విద్యార్థులు తమ తలిదండ్రులకు ఓటు హక్కు పై అవగాహన కల్పించి ప్రతి ఒక్కరు ఓటు వేసే విధంగా ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రామయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పంచాయతీ కార్యదర్శి దేవేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

గుడుంబా తయారీ కేంద్రాలపై పోలీసుల దాడులు

నాటుసారా, బెల్లం పానకం ధ్వసం

నవతెలంగాణ-వెంకటాపురం



మండల పరిధి బెస్తగూడెం గోదావరి సమీప వ్యవసాయ భూముల్లో కొందరు వ్యక్తులు నాటుసారా తయారు చేస్తున్నారన్న సమాచారం మేరకు బుధవారం ఎస్సై ఆర్ అశోక్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. 18లీటర్ల నాటుసారా, సారా తయారీకి వినియోగిస్తున్న డ్రమ్ములు,1600లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేశారు. పోలీసులను చూసి సారా తయారు చేస్తున్న వ్యక్తులు పరారయ్యారు. సారా తయారు చేస్తున్న బెస్తగుడెం గ్రామానికి చెందిన రాజును అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. గ్రామాల్లో ఎవరైనా నాటుసారా తయారు చేసినా, విక్రయాలు జరిపినా చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా రెండు నెలల్లో నీరందించాలి

- జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి



చిన్న కాళేశ్వరం స్టేజ్-2 పంప్ హౌస్ మరమ్మతు పనులను రెండు నెలల్లో పూర్తిచేసి వానాకాలం పంటకు సాగునీరు అందించాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. బుధవారం కాటారం మండలం, గారేపల్లి వద్ద రెండవ దశ పంప్ హౌస్ వద్ద బీరసాగర్ వద్ద నిర్మిస్తున్న చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు నుండి మందిరం, ఎర్ర చెరువులకు సాగునీరు అందించేందుకు చేపట్టాల్సిన చర్యలపై రెవెన్యూ ఇరిగేషన్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... రానున్న రెండు నెలల కాలంలో పంప్ హౌస్ వద్ద గోదావరి నుండి పంప్ హౌస్ అప్రోచ్ కెనాల్, పంప్ హౌస్ మోటార్ల మరమ్మతులు పూర్తి చేయాలని తెలిపారు. మందిరం, ఎర్ర చెరువు నీటి సామర్థ్యాన్ని పెంచేందుకు ప్రతిపాదనలు అందచేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. రెండవ పంప్ హౌస్ వద్ద నిర్మిస్తున్న విద్యుత్ ఉప కేంద్రం పనులు వేగవంతం చేయాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. ఉప కేంద్రం నిర్మాణంలో పనులు జాప్యం కావొద్దని, పనులు నిరంతరాయంగా జరగాలని తెలిపారు. పెండింగ్ భూ సేకరణ ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు. గోదావరి తీర ప్రాంత రైతులకు సాగునీరు అందించేందుకు చేపట్టిన ఈ పనుల వల్ల 45 ఎకరాలకు సాగునీరు అందుతుందని అన్నారు. ప్రాజెక్టు ద్వారా 13 చెరువులకు నీరు సరఫరా జరుగుతుందని, తద్వారా పంటలకు నీటి ఇబ్బందులు లేకుండా సమద్ధిగా నీటి సరఫరా జరుగు తుందన్నారు. అప్రోచ్ కెనాల్ పంప్ హౌస్ మరమ్మత్తు పనులను పూర్తి చేసి ఎర్ర చెరువు, మందిరం చెరువు, కొత్తచెరువు, గారేపల్లి చెరువులను గోదావరి నీటితో నింపాలన్నారు. పెండింగ్ పనులు పూర్తి చేసేందుకు, కాలువల నిర్మాణానికి కావలసిన భూ సేకరణ ప్రక్రియకు, అవసరమైన నిధులు మంజూరుకు ప్రతిపాదనలు అందించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం రెవిన్యూ ఇరిగేషన్ అధికారులతో కలిసి కాటారం మండలంలోని చింతల చెరువు, కొత్త చెరువు, మందిరం చెరువు, ఎర్ర చెరువులను, మహాదేవ పూర్ వద్ద ఆగిపోయిన పైపు లైను పనులను పరిశీలించారు. భూగర్భం నుండి పైపు లైన్లు వేస్తున్నందున రక్షణగా హద్దులు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డీఓ మంగీలాల్, తహసీల్దార్ నాగరాజు, ఇరిగేషన్ డిఈలు ఉపేందర్, సూర్య, పరశురాం, ఏఈలు విజయ కుమార్, వెంకన్న, తిరుపతి, ఎం.ఈ.ఐ.ఎల్ ప్రాజెక్టు మేనేజర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు : సీఐ శంకర్



నవతెలంగాణ-గోవిందరావుపేట

చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పస్రా సీఐ శంకర్ అన్నారు. బుధవారం మండలంలోని పందిరి దొన గుత్తి కోయ గ్రామాన్ని కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా ఎస్ఐ కమలాకర్, సిబ్బందితో కలిసి సీఐ సందర్శించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ... మావోయిస్టులకు ఎలాంటి సహాయ సహకారాలు అందించకూడదు అని, అపరిచిత వ్యక్తులకు ఆశ్రయం కల్పించకుండ ఎవరైనా కొత్త వ్యక్తులు తమ గ్రామంకు వస్తే తమకు సమాచారం అందించాలని తెలిపారు. అనంతరం అక్కడి ప్రజల సమస్య లు అడిగి తెలుసుకుని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

ట్రాక్టర్ బోల్తా... డ్రైవర్ మృతి



నవతెలంగాణ-మంగపేట

ప్రమాదవశత్తు ట్రాక్టర్ బోల్తాపడి డ్రైవర్ మృతిచెందిన సంఘటన మండలంలోని జబ్బోనిగూడెం గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. ఎస్సై రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం... మండల కేంద్రంలోని పొదుమూర్‌కు చెందిన మహమ్మద్ యాకూబ్ పాషా(35) రోడ్డు పనికి వెళ్ళాడు. తిరిగి వస్తున్న క్రమంలో ట్రాక్టర్ అదుపు తప్పి పక్కనే ఉన్న కాలువలో పడిపోగా ట్రాక్టర్ నడుపుతున్న పాషా అక్కడికక్కడే మృతిచెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని స్థానికుల సహకారంతో మృతదేహాన్ని వెలికితీశారు. అనంతరం పోస్ట్‌మార్ట్ నిమిత్తం మృతదేహాన్ని ఏటూరునాగారం ఏరియా ఆస్పత్రికి తరలించారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

చిరుధాన్యాలతో బీపీ, షుగర్‌కు చెక్ పెట్టొచ్చు



ఐసీడీఎస్ సూపర్వైజర్ కళావతి

నవతెలంగాణ-గోవిందరావుపేట

చిరుధాన్యాలతో బీపీ, షుగర్ వంటి వ్యాధులకు చెక్ పెట్టొచ్చని ఐసీడీఎస్ సూపర్వైజర్ కళావతి అన్నారు. బుధవారం మండలంలోని పస్రా అంగన్‌వాడీ సెంటర్-5 చెక్ పోస్ట్ కాలనీ బాలింతలు, గర్భిణులు, మహిళలకు పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కళావతి హాజరై మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రంలో అందిస్తున్న పోషకాహారంను వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ రమ, ఏ జ్యోతి, ఆయా సౌజన్య, తదితరులు పాల్గొన్నారు.

వర్షానికి కూలిన చెట్టు

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండల కేంద్రంలో మంగళవారం రాత్రి వడగండ్ల వర్షానికి మండలంలోని పశువైద్యశాల ముందున్న చెట్టు విరిగి పడింది. దీంతో విద్యుత్ వైర్ తెగిపోవడంతో ఆస్పత్రికి విద్యుత్ అంతరాయం తలెత్తింది. కొన్ని ప్రాంతాలు అంధకారంగా మారాయి. వెంటనే విద్యుత్ అధికారులు స్పందించి అదే రోజు రాత్రి చర్యలు చేపట్టి విద్యుత్ సరఫరా అయ్యేలా చేశారు.



అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలి

- మహాదేవపూర్ సీడీపీఓ రాధిక



నవతెలంగాణ-మల్హర్‌రావు

మూడు సంవత్సరాలు దాటిన చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని మహాదేవపూర్ సీడీపీఓ రాధిక కోరారు. ఈ నెల 9 నుంచి 23 వరకు జరిగే పోషణ పక్వాడ్ వారోత్సవాల్లో భాగంగా మండలంలోని ఆన్‌సాన్‌పల్లి, నాచారం అంగన్‌వాడీ కేంద్రాల్లో బుధవారం పోషన్ పక్వాడ్ కార్యక్రమాన్ని అంగన్‌వాడీల మండల సూపర్‌వైజర్ సరస్వతి నిర్వహించగా సీడీపీఓ హాజరై మాట్లాడారు అంగన్ వాడిల్లో చేర్పించిన చిన్నారులకు ప్రి స్కూల్ బుక్స్, ప్రొఫైల్స్, అభివృద్ధి చార్ట్, పిల్లల పర్యవేక్షణ కార్డు ఉచితంగా అందజేస్తారని అన్నారు. శిశువు పుట్టగానే ముర్రుపాలు పట్టిస్తే పోషకాలు అందుతాయన్నారు. 6 నెలల వరకు తల్లిపాలు మాత్రమే పట్టించాలని ఆతరువాత అంగన్‌వాడీల్లో అందించే బాలామృతం,గుడ్లు పెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెన్నెల, అంగన్ వాడి టీచర్లు టి రమాదేవి, లక్ష్మీ ,విజయ ఆయాలు పాల్గొన్నారు.

రైతులు సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా పశువర్ధక శాఖ అధికారి డాక్టర్ శ్రీదేవి



నవతెలంగాణ-చిట్యాల

ఉచిత గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పశువర్ధక శాఖ అధికారి డాక్టర్ శ్రీదేవి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో జిల్లా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నెలరోజులపాటు గాలికుంటు టీకాల నివారణ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో 507 పశువులకు ఉచిత టీకాలను డాక్టర్ మహతి ఆధ్వర్యంలో వేయించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకన్న, కవిత, నెహ్రూ, సుమిత్ర, గోపాలమిత్రలు, తదితరులు పాల్గొన్నారు.

రిజర్వేషన్లు కల్పించి ప్రోత్సహించాలి

లోడి సాంఘిక సేవా సంస్థ ప్రతినిధులు



నవతెలంగాణ-పలిమెల

మహిళలకు అన్ని రంగాలలో రిజర్వేషన్లు కల్పించి ప్రోత్స హించాలని లోడి సాంఘిక సేవా సంస్థ ప్రతినిధులు అన్నారు. బుధవారం పలిమెల మండల కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని లోడి మహిళా సేవా సంస్థ ఆధ్వర్యంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. తరతరాలుగా మహిళలకు ఆశించిన రీతిలో వేతనం రాక అవమానాలు ఎదుర్కోలేక క్లారా జెట్కిన్ అనే మహిళ అంతర్జాతీయ స్థాయిలో ఉద్యమాలు చేసి మార్చి 8 న తమ హక్కులను సాధించుకున్నట్లు గుర్తు చేశారు. మహిళలు అన్ని రంగాలలో అభ్యున్నతిని సాధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మదర్ థెరిస్సా బ్యాంక్ మేనేజర్ మేకల మల్లేషం, నామని సుగుణ, వేల్పుల సరోజన, జల్లారపు మల్లిక, వెంకటస్వామి, స్వరూప మరియు స్వశక్తి గ్రూపు మహిళలు పాల్గొన్నారు.

కేఎల్పీ గనిలో 'బుచ్చయ్య' పర్యటన

నవతెలంగాణ -కోల్‌బెల్ట్

భూపాలపల్లి ఏరియా కేఎల్పా గనిలో బుధవారం సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్‌టియుసి) భూపాలపల్లి బ్రాంచ్ ఉపాధ్యక్షులు జోగ బుచ్చయ్య పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాటి పరిష్కారం దిశగా ప్రయత్నిస్తామని కార్మికులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిట్ సెక్రటరీ సిహెచ్ రాజేష్, బ్రాంచ్ నాయకులు నర్సింగరావు, సీనియర్ నాయకులు ఆర్. శంకర్, సంగెం శ్రీనివాస్, వినోద్, మాతంగి రమేష్, చీకటి తిరుపతి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలి : జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ-వెంకటాపురం



నీటి ఎద్దడి నివారణకు సమగ్ర ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. బుధవారం వెంకటాపురం ఎంపీడీఓ కార్యాలయంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు) పి శ్రీజతో కలసి మిషన్ భగీరథ ఆర్‌డబ్ల్యుఎస్, విద్యుత్ శాఖ, మండల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి కలెక్టర్ మాట్లాడారు. నీటి సరఫరాలో సమయపాలన పాటించాలని సూచించారు. మంచినీటి నీటి సరఫరాలపై నివేదికలు అందజేయాలని, నీటి వృథాను అరికట్టడం ద్వారా ప్రతి ఇంటికి సమృద్ధిగా నీరు అందించేందుకు అవకాశం ఉందని అన్నారు. మంచి నీటి వినియోగం, నీటి సంరక్షణ చర్యలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. కొందరు ఎక్కువ నీరు వినియోగించడం వల్ల నీటి వృధా కావడంతో పాటు భూగర్భ జలాల సైతం అడుగంటిపోతున్నాయని, నియంత్రణకు కృషి చేయాలని తెలిపారు. మంచినీటి సరఫరాలో లైన్ ఆపరేటర్లు అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదన్నారు. మంచినీటి సరఫరాలో ఈ మూడు నెలలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్‌డబ్ల్యూఎస్ సీఈ శ్రీనివాసరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ మాణిక్యరావు, ఎన్‌పీడీసీఎల్ డీఈఈ నాగేశ్వర రావు, మండల స్పెషల్ ఆఫీసర్ రాంపతి, ఎంపీడీవో జి రాజేంద్రప్రసాద్, తహసీల్దార్, మండల వైద్యాధికారి, మండల విద్యాధికారి, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలి : ఓపెన్ కాస్ట్ ప్రభావిత రైతులు

నవతెలంగాణ-భూపాలపల్లి

నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధి ఆకుదారివాడ, ఫకీర్ గడ్డ రైతులు కోరారు. బుధవారం హైదరాబాదులో సింగరేణి సీఎండీ బలరాంనాయక్ ను కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... భూపాలపల్లి ఓసి-2 ద్వారా బ్లాస్టింగ్, దుమ్ము, ధూలితో ఇండ్లు పగుళ్ళు, అనేక మంది వ్యాధుల బారిన పడి చనిపోతున్నారని వివరించారు.



స్పందించిన సీఎండీ బలరాం నాయక్ మాట్లాడుతూ ... డైరెక్టర్స్, ఏరియా జీఎంలతో ఇంటర్నల్ మీటింగ్ పెట్టి వివరాలు సేకరించి ప్రభావిత ప్రాంత ఆకుదారివాడ, పకీరు గడ్డ రైతుల నష్టపరిహారం గురించి చర్చిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బుర్ర రమేష్, బుర్ర రాజయ్య,బుర్ర అనిల్, బుర్ర నాగరాజు, బుర్ర రాజు, సెగ్గం శంకర్,కొల రాజ మల్లు, భీమనపల్లి మహేందర్,బుర్ర మనోజ్, విస్లావత్ హతిరం, సీతనాయక్, యాకుబ్, ఆముదల రాం చందర్, బాలయ్య,సతీష్, తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం సద్వినియోగం చేసుకోవాలి : జెడ్పీ సీఈఓ

నవతెలంగాణ-చిట్యాల



అంగన్‌వాడీ కేంద్రాల్లో లభించే పోషకాహారాన్ని చిరుధాన్యాలను గర్భిణులు, పిల్లలు తప్పనిసరిగా సద్వినియం చేసుకోవాలని జెడ్పీ సీఈవో విజయలక్ష్మి అన్నారు. బుధవారం మండలంలోని జూకల్ గ్రామంలో అంగన్‌వాడీ టీచర్స్ ఏర్పాటు చేసిన పోషణ పక్వాడా కార్యక్రమానికి డీడబ్ల్యూఓ నాగేశ్వరరావు, ఎంపీడీఓ రామయ్య, తహసీల్దార్ ఖాజా మొహద్దీన్ తో కలిసి ఆయన హాజరయ్యారు. ఐసీడీఎస్ సూపర్వైజర్ జయప్రధ ఆధ్వర్యంలో పోషణ పక్వాడా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం జెడ్పీ సీఈవో మాట్లాడుతూ మొదటి వెయ్యి రోజుల ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. హ్యాండ్ వాష్, శానిటేషన్, డయేరియా, రక్తహీనత, కౌమారదశ, ప్లాస్టిక్ వాడకం తగ్గించడం, వర్షపు నీటి పరిరక్షణ, ఆయుష్ పద్ధతుల ద్వారా ఆరోగ్యకరమైన జీవితం పర్యవేక్షణ పరిసరాల పరిశుభ్రత, తదితర అంశాలపై వివరించారు. ఎర్లీ చైల్డ్ కేర్ ఎడ్యుకేషన్ కార్నర్ ఏర్పాటు చేసి పోషకాహార ప్రదర్శన ఏర్పాటు చేసి చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు. అనంతరం పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ నవత, పంచాయతీ సెక్రెటరీ దేవేందర్, ఐసిపిఎస్ రాజ్ కుమార్, హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అంగన్‌వాడీ టీచర్స్, ఆయాలు, తదితరులు పాల్గొన్నారు.

కన్నుల పండువగా వెంకటేశ్వర కళ్యాణం

నవతెలంగాణ-మంగపేట



వార్షిక వేదాధ్యయనంలో భాగంగా బుధవారం మండలంలోని కమలాపురం బిల్ట్ కాలనీలో పద్మావతి, అలివేలుమంగల సమేతంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని వేద పండితులు వైభవంగా నిర్వహించారు. ఉదయం 8 గంటలకు స్వామి వారికి అభిషేకం, ఉదయం 11 గంటలకు పద్మావతి, అలివేలుమంగా సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణాన్ని అర్చకులు కలకోట రామాచా ర్యులు, ప్రతాపురం వంశీకుమారాచార్యులు జీడికంటి మదుసూదనాచార్యులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు ప్రతాపురం శ్రీనివాసచార్యాలు, ఫిన్ క్విస్ట్ సీనియర్ అడ్మినిస్ట్రేటివ్ సీనియర్ మేనేజర్ ప్రసాద్ నాయర్, కోరుకోప్పుల శంకర్, గూడ యాదగిరి, సిద్దంశెట్టి లక్ష్మన్ రావు, నల్లూరి పద్మారావు, కోనేరు రాంబాబు, సిద్దంశెట్టి శ్రీనివాసరావు, నల్లూరి శ్రీనివాసరావు, వంగేటి వెంకటరెడ్డి, రామిడి సురేష్, ఫిన్ క్విస్ట్ సిబ్బంది ఆరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

అడవుల సంరక్షణ అత్యంత ప్రాధాన్యతగా భావించాలి

- ములుగు ఎఫ్‌డీఓ ఎన్ జోగేందర్

నవతెలంగాణ - ములుగు

అడవుల సంరక్షణ అత్యంత ప్రాధాన్యతగా భావించాలని, అడవుల సంరక్షణకు చిత్తశుద్ధితో కృషి చేయాలని ములుగు ఎఫ్‌డీఓ ఎన్ జోగేందర్ అన్నారు. ప్రముఖ పర్యాటక కేంద్రమైన లక్నవరంలో 34 బ్యాచ్ శిక్షణలో ఉన్న బీట్ అధికారులు ఫారెస్ట్ అకాడమీ డైరెక్టర్ గంగారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం పరిశీలించి, లక్నవరంలో స్వచ్చత కార్యక్రమంలో పాల్గొన్నారు. ట్రైనింగ్‌లో భాగంగా 8 కిలోమీటర్ల ట్రెక్కింగ్‌బ నిర్వహించారు. ఈ సందర్భంగా



ఎఫ్‌డీఓ జోగేందర్ మా ట్లాడుతూ మానవ మనుగడ అడవులతోనే ముడిపడి ఉందని, అడవుల సంరక్షణను బీట్



అధికారులు బాధ్యతగా భావించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ అధికారిని మాధవి శీతల్, సెక్షన్ అధికారి వేణుగోపాల్ రెడ్డి, బీట్ అధికారులు దీప్ లాల్, అర్జున్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నామినేటెడ్ పదవుల్లో బలహీన వర్గాలకు స్థానం కల్పించాలి

జాతీయ బీసీ సంఘం జిల్లా ఇన్‌చార్జి సమ్మయ్య

నవతెలంగాణ-మల్హర్‌రావు

నామినేటెడ్ పదవుల్లో బలహీన వర్గాలకు సముచితమైన స్థానం కల్పించాలని జాతీయ బీసీ సంఘం భూపాలపల్లి జిల్లా ఇన్‌చార్జి విజయగిరి సమ్మయ్య విజ్ఞప్తి చేశారు. బుధవారం మండలంలోని



కొయ్యూర్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మంథని ని యోజకవర్గంలోని కాళేశ్వరం దేవస్థానం చైర్మన్ బలహీన వర్గాల బీసీ బిడ్డ భాస్కర వెంకటరమణకు ఇవ్వాలన్నారు. మహదేవపుర్ మండలానికి చెంది న భాస్కర వెంకటరమణ తండ్రి కృష్ణమూర్తి, మాజీ స్పీకర్ శ్రీపాదరావు నుండి ప్రస్తుతం మంత్రిగా ఉన్న శ్రీధర్‌బాబు నాయకత్వంలో కూడా కాంగ్రెస్ పార్టీకి అధికారం వచ్చే విధంగా కృషి చేశారని తెలిపారు. రమణ కుటుంబం జీవితకాలం కాంగ్రెస్ పార్టీకి సేవ చేశారని గుర్తు చేశారు. రమణకు చైర్మన్ పదవి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

దారి ధ్వంసం... రైతుల ఆవేదన

నవతెలంగాణ-మంగపేట

తమ పంట పొలాలకు వెళ్ళే దారిని ఫారెస్ట్ అధికారులు గుంతలు తీసి ధ్వంసం చేయడంతో తాము పంట పొలాలకు వెల్లేదెలా... సాగు చేసుకునేదెలా అని మండలంలోని రేగులగూడెం, కమలాపురం గ్రామాల రైతులు అవేదన వ్యక్తం చేశారు. రేగులగూడెంలో సాగు చేసుకుంటున్న రైతులు, రైతు కూలీలు బుదవారం వారి గోడును పాత్రికేయుల ముందు వెళ్లబోసుకున్నారు. సుమారు 300 మంది రైతులు, కూలీలు ప్రతినిత్యం ఆ దారి గుండానే వెళ్లి వ్యవసాయం మరియు కూలీ పనులు చేసుకుంటూ బ్రతుకుతున్నామని తెలిపారు. తమ



జీవనోపాధికి ప్రధాన మార్గంగా ఉన్న దారిని ఫారెస్ట్ అధికారులు మంగళవారం రాత్రి జేసిబిలతో గుంతలు తీసి పొలాలకు వెళ్ళడానికి దారి లేకుండా చేశారని ఆవేదన వ్య చేశారు. తాము పండించిన పంటలను, కూరగాయలను కమలాపురం వచ్చి విక్రయించుకోవడానికి ఆ దారే శరణ్యమని కావున ఫారెస్ట్ అధికారుల తీసిన గుంతలను వెంటనే పూడ్చి ఆ దారిపై ఆధారపడ్డ రైతాంగాన్ని, రైతు కూలీలను ఆదుకోవాలని రేగులగూడెం, కమలాపురం గ్రామాలకు చెందిన రైతులు కోరుతున్నారు.



దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేయాలి

నవతెలంగాణ-వెంకటాపురం

మండలంలోని కోమరంబీం కాలానికి చెందిన గిరిజన మహిళపై దాడి చెందిన వలస గిరిజ నేతరులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ జీఎస్పీ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం హైదరాబాద్‌లో ట్రైబల్ వెల్ఫేర్ కమిషనర్ కార్యాలయంలో అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో గొండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర కన్వీనర్ సొందే వీరయ్య, రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యానా రాయణ, రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో ఐసీటీసీలు ఎక్కడ ?

నవతెలంగాణ-మహాదేవపూర్

సమాజాన్ని గడగడలాడిస్తున్న ఎయిడ్స్ మహమ్మారిని గుర్తించేందుకు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పరీక్ష కౌన్సిలింగ్ కేంద్రాలు(ఐసీటీసీలు) లేకపోవడం శోచనీయం. మహా దేవపూర్‌తో పాటు చిట్యాలలో సామాజిక ఆరోగ్య కేంద్రాలు ఉండగా, వీటిలో హెచ్ఐవీ ఎయిడ్స్ వ్యాధి నిర్ధారణ పరీక్ష కేంద్రాలు, కౌన్సిలింగ్ కేంద్రాలు గత 19 సంవత్సరాలుగా పనిచేస్తూ ఉండగా కేంద్ర ప్రభుత్వంలోని జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ రేషనలైజేషన్ పేరిట ఐసీటీసీ కేంద్రాలను ఎత్తివేసింది. జిల్లా కేంద్రంలోని వందపడకల మాతా శిశు జనరల్ ఆసుపత్రితో పాటు మెడికల్ కాలేజీలో కూడా ఐసిటిసి లేని విషయాన్ని జాతీయ సంస్థలకు నివేదించకపోవడం జిల్లా అధికార యంత్రాంగం నిర్లక్ష్యానికి నిదర్శనం. ఇప్పటివరకు మహాదేవపూర్ ప్రాంతంతో పాటు చిట్యాల, భూపాలపల్లి



ఆసుపత్రులలో ఐసిటిసిలు లేకపోవడం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మహాదేవపూర్ కేంద్రంగా ఐసిటిసి కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లయితే తెలంగాణ మహారాష్ట్ర, చత్తీస్గఢ్ రాష్ట్రాల సరిహద్దు ప్రాంత ప్రజలకు గిరిజన గూడా లాలకు ఉపయోగ కరంగా ఉంటుంది.

ఐసీటీసీలు లేకపోవడం శోచనీయం

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఎక్కడా ఐసీటీసీలు లేకపోవడం శోచనీయం. ఇప్పటికైనా ఐసీటీసీలు ఏర్పాటు చేసి ఏఆర్‌టీ మందులు అందుబాటులో ఉంచాలి. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర ఐటీ శాఖ మన్త్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు వినతి పత్రాలు కూడా సమర్పించాం.

-బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, వెంకటరమణ



జర్నలిస్ట్ లచ్చయ్యకు జెడ్పిటిసి పరామర్శ

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండల నవతెలంగాణ సీనియర్ జర్నలిస్టు కే లచ్చయ్య కాలుకు దెబ్బ తగిలి అనారోగ్యంతో బాధపడుతున్నాడు. బుధవారం జెడ్పిటిసి గుడాల అరుణ శ్రీనివాస్ లచ్చయ్యను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఆమె వెంట నిన్నెల గట్టయ్యసురేందర్ ఉన్నారు.



కవితా... ఓ..... కవితా....... నీ...కివే మా
.... వంద వందనాలు
ప్రపంచ కవితా దినోత్సవాన అందుకో మా
తేనెలొలుకు తెలుగు నీరాజనాలు
కవి కలం నుండి జాలు వారిన అక్షరాల
కూర్పుతో ఉద్భవించిన కవిత్వమా...
కవి లోని భావాలకు భావావేశాలకు
భావోద్వేగాలకు రూపం ఇచ్చిన
కవిత్వమా....
కవితా... ఓ...... కవితా... నీ.... కివే మా
వంద వందనాలు
ప్రపంచ కవితా దినోత్సవాన అందుకో మా
తేనెలొలుకు తెలుగు నీరాజనాలు
కవి లోని అంతరంగమున మధు
మధురమైన సంగతులను సవివరంగా
శావ్యంగా శ్రోతలకు విన్నవించ విచ్చేసిన
కవిత్వమా.
కవిలోని ఆలోచనలలో నలుగుతున్న
భడభాగ్నిని తొలుచుకుంటూ బాహ్య
ప్రపంచం లోకి
బాణీ కట్టి వచ్చిన కవిత్వమా.
కవితా..... ఓ.... కవితా....... నీ.... కివే
మా వంద వందనాలు
ప్రపంచ కవితా దినోత్సవాన అందుకో మా
తేనెలొలుకు తెలుగు నీరాజనాలు.

- పి వీణరామ్, మైలారం

ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

సీఐ రాజు

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ

పార్లమెంట్ ఎన్నికల దష్ట ఎన్నికల కోడ్ అమలులో ఉందని స్థానిక సీఐ రాజు తెలిపారు. సెల్‌ఫోన్‌లో వివాదాస్పదమైన పోస్టింగులు, ఫార్వర్డ్ మెసేజ్‌లు గాని పోస్ట్ చేయవద్దన్నారు. ఎవరైనా ఆదేశాలను బేఖాతరు చేసి పోస్టులు పెడితే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగు తుందని సీఐ హెచ్చరించారు.

అవాస్తవాలు సృష్టించి రాజకీయ పబ్బం గడుపుతున్నారు

జెడ్పీటీసీ గొర్రె సాగర్

నవతెలంగాణ-చిట్యాల

రాజకీయాల లబ్ధి కోసం, నిజనిరూపణ లేని అవాస్తవాలు సృష్టించి రాజకీయ పబ్బం గడుపుతున్నారని చిట్యాల జెడ్పిటిసి గొర్రె సాగర్ అన్నారు. బుధవారం చిట్యాల మండలం చైన్‌పాక గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చైన్‌పాక గ్రామంలో నిరుపేదలైన 20 మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు కాగా గత ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారన్నారు. లబ్ధిదారులకు ఇల్లు మంజూరు చేయించడమే కాకుండా తగిన సామాగ్రిని సమకూర్చినట్టు చెప్పారను. ఎమ్మెల్సీ మధుసూదనాచారి హయాంలో మంజూరైన డబుల్ బెడ్ రూమ్ ఇల్లులు గత ఎమ్మెల్యే రమణారెడ్డి పిరియడ్ కాలవ్యవధిలో గహ నిర్మాణ వస్తువులు పెరగడం వలన కాంట్రాక్టర్, గ్రామ లబ్ధిదారులు కలిసి చేసుకునే ఒప్పందం రూ.1లక్ష రూపాయలు అదనంగా చెల్లిస్తే కట్టి ఇస్తానని కాంట్రా క్టర్ అన్నారాననరు. కానీ కొంతమంది రాజకీయ లబ్ధి కొరకు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల కోసం తనపై బురద జల్లుతున్నారని అన్నారు. ఇండ్ల మంజూరు ఆన్లైన్లో లేవని, అక్రమంగానే డబ్బులు వసూలు చేశారని వచ్చిన ఆరోపణలు అవాస్తవమని అన్నారు. ఈ విషయంలో తాను ఎలాంటి విచారణకైనా సిద్ధమని అన్నారు. అవాస్తవాలకు పాల్పడితే పరువు దావా నష్టం వేస్తానని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో



పీఏసీ ఎస్ చైర్మన్ కుంభం క్రాంతికుమార్‌రెడ్డి, ఎంపీటీసీ భూక్యా సుజాత రాజు నాయక్, జంబల తిరుపతి, మండల నాయకులు కూర మహిపాల్ రెడ్డి, కర్రే అశోక్‌రెడ్డి, పుట్టపాక మహేందర్, పువ్వడి వెంకన్న, పిట్ట సురేష్ లావుడియా రాజు నాయక్, బానోత్ శ్రీనునాయక్, భూక్యా మోహన్, కసర్ల దేవేందర్, దాసరి తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.